305 945

HYDERABAD EDITION

హైదరాబాదు
బుధవారం
18-3-1981

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 67
సంచిక 341
పుటలు : 6
వెల: 40 పైసలు



రంగారెడ్డి జిల్లా పరిషత్ హాలులో మంగళవారం జరిగిన జాయింట్ కలెక్టర్లు, జిల్లా అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రసంగించినప్పటి దృశ్యం. చిత్రంలో పురపాలక శాఖ మంత్రి శ్రీ సరోజిని పుల్లారెడ్డి, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కె. సత్యనారాయణ రాజు కూడా వున్నారు.

హెచ్చు ధరకు విడిభాగాల కొనుగోలు: ఆర్.టి.సి. చర్యపై దర్యాప్తు: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17

ఆర్. టి. సి. విజయవాడ డిపో అవసరాలకు పంపించబడిన అధిక ధరలకు మోటారు విడిభాగాలు కొనుగోలు చేయడం పట్ల మంగళవారం ఉదయం శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

బొంబాయిలోని ఒక సంస్థ నుండి టిటిని కొనుగోలు చేయటం, రవాణామంత్రి శ్రీ కె. లక్ష్మయ్య (వస్త్రోత్పత్తి మాయలో కల్పించారు) ఈ వ్యవహారం గురించి లక్షల విలువ గల మోటారు విడిభాగాలు ఆర్. టి. సి. సభ్యులు, దక్షిణమధ్య రైల్వే అర్థిక సలహాదారు శ్రీ జి. సి. శ్రీవాస్తవ దర్యాప్తు చేస్తున్నారని, అయిన నివేదికలో వివేచక సమర్పించారని శ్రీ లోకయ్య తెలియజేశారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ ఎ. లక్ష్మీనారాయణ (మార్కిస్టు) అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి శ్రీ లోకయ్య జవాబిస్తూ బొంబాయిలోని విజయ కూర్మియల్ కల్పోరేషన్ నుండి 13.2.80న రు. 3.11 లక్షల విలువ గల మోటారు విడిభాగాలు కొనుగోలు చేసినట్లు తెల్పారు.

కేటలాగు ధరకు మించి విడిభాగాలకు ధర చెల్లించినట్లు మంత్రి చెప్పారు. కొనుగోలు చేసిన విడిభాగాలు అప్పట్లో మార్కెటులో కొరతగా వున్నాయని, రోడ్డు రవాణా సంస్థ వద్ద నిల్వలేవని, బస్సులను విరివిగా నడపడానికి విడిభాగాలను అధిక ధరకు కొనుగోలు చేయవలసి వచ్చిందని మంత్రి అన్నారు. ఆర్. టి. సి. కి విడిభాగాలు సప్లయి చేసే ఉత్పత్తిదారుల వద్ద కూడా విడిభాగాలు లభించుటంలేదు. విజయ కూర్మియల్ కార్పొరేషన్ (బొంబాయి) వద్ద నుండి వాటిని కొనుగోలు చేశామని శ్రీ లోకయ్య చెప్పారు.

విడిభాగాలు ప్రమాణకమైనవి కాదని, నాణ్యతకు కొనుగోలు చేశారని శ్రీ రాఘవరెడ్డి చేసిన ఆరోపణను శ్రీ లోకయ్య ఖండించారు. కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ సుమారు 17 లక్షల రూపాయల విలువ గల విడిభాగాలకు అర్డరు లు... రు. 14 లక్షల విలువ గల సరుకు కొనుగోలు...

(2 వ పేజీ చూడండి)

ఆటో, టాక్సీ ఛార్జీల పెంపు

హైదరాబాదు, మార్చి 17:
ఇంటర్‌సిటీలలో ఆటోలు, టాక్సీ ఛార్జీలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రోడ్ రవాణా కమిషనర్ సిఫార్సుల ఆధారంగా ఈ రేట్లు పెంచుతున్నట్లు రవాణాశాఖ మంత్రి శ్రీ కె. లక్ష్మయ్య శాసన సభలో మంగళవారం ప్రకటించారు.

ప్రస్తుతం రు. 1—20గా ఉన్న ఆటో కనీస ఛార్జీని రు. 1—30కి పెంచాలని నిర్ణయించారు. అదనపు కిలోమీటర్ ఛార్జీ 0.70 పైసలనుండి 0.75పైసలకు పెంచుతారు. వెయిటింగ్ ఛార్జీ ప్రతి 5 నిమిషాలకూ 15 నుంచి 20 పైసలకు పెరుగుతుంది.

టాక్సీ కనీస ఛార్జీని రు. 2 నుంచి రు. 2—20కి పెంచాలని నిర్ణయించారు. అదనపు కిలోమీటర్ ఛార్జీ రూ.1.50లో మార్పులేదు. ప్రతి నిమిషానికి చెల్లించే వెయిటింగ్ ఛార్జీ 0—20పైసలు కూడా అలాగే వుంటుంది.

గుజరాత్‌లో పోలీసుల కాల్పులు ఒక వ్యక్తి మరణం

అహ్మదాబాద్, మార్చి 17

కైరా జిల్లాఆనంద్‌లో పోలీసులనుంచి రైఫుల్ లాక్కోడానికి యత్నించినందుపై పోలీసు కాల్పులు జరుపగా మంగళవారం ఒక వ్యక్తి మరణించాడు. ఇక్కడికి ఈరాత్రి అందిన సమాచారం ఈ సంగతి తెలియ చేస్తోంది.

రాళ్ల విసరుడు, దుకాణాలదోపిందులుగల పెట్టడం లాంటి సంఘటనలు జరిగిన పట్టణాలలో ఆనంద్ మూడవది. నాడియాడ్, ఉమ్రెత్‌లలోకూడా ఈ సంఘటనలు జరిగాయి.

మెడికోల ఆశ

తమ వాలుగు సూత్రాల పథకాన్ని ప్రధాని పరిశీలించడం కోసం గుజరాత్ మెడికోలు ఇపుడు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో పలువిడతలు జరిపిన చర్చల వల్ల ఫలితం కుదిరిచక పోవడంతో వారి పునుడు ఆశతో ప్రధాని పరిశీలనకై ఎదురు చూస్తున్నారు.

మార్చి 22న మలోపారి చర్చలకు లోనైనవి రాలేసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పంపిన అహ్వానాన్ని వారు తిరస్కరించారు. ఫలించని చర్చలు జరుపడం వల్ల ప్రయోజనం ఉండబోదని కార్యాచరణ సంఘం ప్రతిని ప్రకటించారు.

రిజర్వేషన్లు ప్రతిపాదించిన విద్యార్థులకు ఆటంకం కాదాని, శ్రీమతిగాంధి ఢిల్లీలో చేసిన ప్రకటనను కార్యాచరణ సంఘం అభినందించింది. డా. మనేష్ వైష్ణవ్, సభ్యుడు డా. రమేష్‌గాంధి అభినందించారు. బలహీన వర్గాల విద్యార్థులకు రిజర్వేషన్లు అటనపు సహాయం అందుపర్చా, అది మంచి విధానం కాబోదన్నారు.

రిజర్వేషన్ల విధానాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు జాతీయస్థాయిలో ఒక సంఘాన్ని నియమించాలని మాజీ ఎం.పి. శ్రీ . మవులంకర్ సూచించారు.

లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 17:
గుజరాత్‌లోను, దేశంలో ఇతర చోట్ల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళన గురించి బుధవారంనాడు లోక్‌సభలో చర్చిస్తుంది.

సభ రేపటికి వాయిదా పడేముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ భీష్మ నారాయణ్ సింగ్ ఈ సంగతి సభలో ప్రకటించారు.

కేంద్ర సిబ్బందికి మరో డి. ఎ. వాయిదా చెల్లింపు

న్యూఢిల్లీ, మార్చి 17:
కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి గత డిసెంబర్ నుంచి అమలులోకి వచ్చే విధంగా ప్రస్తుతం అదనపు వాయిదా చెల్లించేలా చేసే కూడదని ఆర్థికశాఖమంత్రి శ్రీ శివ్ శర్మ రాజ్యసభలో వెల్లడించారు. ఫిబ్రవరి 1 నుంచి మరో వాయిదా కూడా చెల్లించాల్సి వుందని, ఇందుకు కారణం జనవరి వ్యయ సూచిక సగటు 8 పాయింట్లు పెరగడమేనని చెప్పారు.

స్వామి దివేశ్‌చంద్ర ప్రశ్నకు జవాబిస్తూ డిసెంబరులో 12 నెలల సగటు జీవన వ్యయసూచిక 389.50 పాయింట్లు, జనవరిలో 392.83 పాయింట్లు వున్నదని తెలిపారు. నవంబరు ఆఖరుకు376పాయింట్లు 8 పాయింట్లు పెరిగాయని సెప్టెంబరు 1 నుంచి ఇచ్చినడి.ఏ.కు ఈ376 పాయింట్లు ప్రాతిపదిక అని వివరించారు.

జాతీయ మార్గదర్శక సంఘం

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి త్వరలో జాతీయ సాయిలో ఉన్నతాధికారులతో కూడిన ఒక స్వయం ఉపాధి విషయాల మార్గదర్శక సంఘం ఏర్పాటు చేయబడగలదని కార్మికశాఖ సహాయమంత్రి శ్రీమతి రాందులారీసిన్హా రాజ్యసభలో ఒక సవరణ తీర్మానానికి జవాబిస్తూ తెలియచేశారు.

పాలిటెక్నిక్ విద్యార్థులపై లాఠీఛార్జి

హైదరాబాద్, మార్చి 17
నేడిక్కడ రాళ్ళు రువ్వుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జీ జరిపారు. బాష్పవాయువు ప్రయోగం కావించారు.

సహకార సంస్థలకు త్వరలో ఎన్నికలు: అమరనాథ రెడ్డి హామీ

హైదరాబాదు, మార్చి 17:
సహకారశాఖ మంత్రి శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి శాసనసభలో 1981—82 సంవత్సరం సహకార శాఖ పద్దులు ప్రతిపాదిస్తూ సహకార సంవత్సరాలలోనే ఎన్నికల నిర్వహించాలనుని హామీ ఇచ్చారు. స్థానాల కేటాయింపు నియమంతో సంబంధం లేని సహకార సంస్థలు అంటే సహకార గృహనిర్మాణ సంఘాల వంటి సంస్థకు అప్పుడే ఎన్నికలు జరిగాయని, ఇతర సహకార సంస్థల విషయంలో వాటికి సంబంధించిన సవరణ అనతికాలంలో ప్రకటించబడుతుందని ఆయన చెప్పారు.

విశాఖపట్టణం జిల్లాకు ప్రత్యేక సహకార కేంద్ర బాంకును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది.

1980—81 సంవత్సరం రబ్బా పంట కాలంలో 20 కోట్ల రూపాయల మేరకు కేంద్ర సహకార బాంకులు ఋణాలు సమకూరుస్తాయి.

కరువు పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలలో సాయపడేందుకు మధ్యకాలిక (మార్పిడి) పరిమితుల క్రింద నలుగు కేంద్ర సహకార బాంకులకు మెదక్, నల్లగొండ, భువనగిరి, కరీంనగర్ రిజర్వు బాంకు 2 కోట్ల 40 లక్షల 76 వేల రూపాయలు అర్థిక సహాయాన్ని అందజేసింది.

సహకార బ్యాంకులకు రైతులు ఇవ్వవలసిన బుణాన్ని తగ్గించే ధ్యేయంతో సన్నకారు రైతులకు అనేక సహాయ చర్యలను ప్రభుత్వం తీసుకున్నది.

రాష్ట్ర వ్యవసాయ పరపతి స్థిరీకరణ నిధి అనే పద్దు క్రింద 'రివాలింగ్ నిధి' ఏర్పాటు చేయవలసిందిగా భారతీయ రిజర్వు బాంకు రాష్ట్ర ప్రభుత్వాన కోరాంచింది.

క్షుద్ర సహకార బ్యాంకులు డిపాజిట్లను పెంపొందించడానికి కృషి చేస్తున్నాయి.

సహజ విత్తులు, తుప్పు వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో రైతులలో పునరావాసానికి బాంకులు అర్థిక సహాయం చేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బాంకు 65 కోట్ల రూపాయల ఋణం అందజేసే కార్యక్రమాన్ని సాధారణ పథకం క్రింద 10 కోట్ల రూపాయలు, ప్రత్యేక పథకాలు క్రింద 55 కోట్ల రూపాయలు 1980—81 సంవత్సరంలో తలపెట్టింది. ఈ కార్యక్రమానికి మద్దతుగా ప్రత్యేక అభివృద్ధి డివిజనర్లకు గాను రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 375 లక్షల రూపాయల కేటాయింపు ఖర్చవ్వనుంది.

ఈ ప్రస్తుత సంవత్సరంలో వివిధ వ్యవసాయదారులకు అవగా పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, గొర్రెల పెంపకం, చేపల పెంపకం, తోటల పెంపకం, పట్టు పరిశ్రమ, గోబర్ గ్యాస్ ప్లాంట్లు స్థాపన వంటివాటికు విద్యుచ్ఛక్తి అందివ్వటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులో డిపాజిటు చేయడానికి బ్యాంకులు మంజూరు, ఎద్దులూ, ఎద్దు బళ్ళూ కొనుగోలుకుగాను ఋణాలు అందజేయడానికి కేటాయింపులు జరుగుతున్నాయి.

అప్పుదారుల నుంచి అప్పు వాయిదాలు వసూలు చేసేటందుకు జీప్ చార్జీలను వ్యవసాయ అభివృద్ధి బాంకులు వసూలు చేసే విధానానికి స్పష్టత చెప్పవలసినదిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

వడగళ్ళ వానలో దెబ్బతిన్న ప్రజలకు తక్షణ సహాయం: శాసన సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17:

వడగళ్ల వాన వల్ల నష్టపోయిన ప్రజలకు తక్షణం సహాయం అందజేయాలని శాసనసభలో అన్నిపక్షాల సభ్యులు కోరారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభ అంధ్ర 329 కింద పలువురు శాసనసభ్యులు వాన బీభత్సం గురించి ప్రస్తావించారు. వడగండ్ల వానవల్ల తెలంగాణాకు నష్టం జరిగిందని శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కుర్కుర్తి తాలూకాలో వేయి ఎకరాల పంట, కోళ్ళు, పశువులు మృతిచెందాయని 20 గ్రామాలలో గుడిసెలు తగలబడిపోయాయని చెప్పారు. కరువు నివారణ పథకం లేదా వడగండ్ల వాన వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా ఏదో ఒకటి మార్చి చేయాలని శ్రీ జైపాల్‌రెడ్డి కోరారు. నష్టపోయిన ప్రజలకు సహాయం అందజేయాలని శ్రీ జి. జగన్నాథం (ఇం. కాం.) చెప్పారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇవ్వాలని కోరారు. ఆ తాలూకాలో 10 లంబాడీ తండాలు, 10 హరిజన కాలనీలు ప్రజలు నిలువ నీడ లేకుండా పోయారు. సుర్భిల నాటక కంపెనీ వారు బాగా నష్టపోయారని అని అన్నారు.

ఈనెల 10, 11, 12 తేదీలలో వడగళ్ల వాన వల్ల నల్లగొండ జిల్లాలో ఇద్దరు వ్యక్తులు, వేయి గొర్రెలు, 50 పశువులు చనిపోయినట్లు శ్రీ ఎన్. రాఘవరెడ్డి (మార్కిస్టు) చెప్పారు. పరి, పొగాకు దెబ్బతిన్నాయి కాబట్టి, పశువులకు గడ్డి కూడా దొరకడం లేదన్నారు.

నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతంలో 40 గ్రామాలు వడగండ్ల దెబ్బతిన్నాయని, పెరిపోడ్, విద్యుచ్ఛక్తి స్తంభాలు మెలితిరిగిపోయాయని శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి (ఇం.కాం.) చెప్పారు.

మునుగోడు ప్రాంతంలో వేయి తాటి చెట్లు కూలిపోయాయి. ఒక బాలిక మరణించిందని అన్నారు. ఇళ్ళు, కరెంటు బిల్లు సహాయం, రుణాలు మాఫీ చేయాలని కోరారు.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలో 10 గ్రామాలలో పంట దెబ్బతిన్నట్లు డాక్టర్ సుందరరామిరెడ్డి (ఇం. కాం.) చెప్పారు. ప్రభుత్వ సహాయాన్ని పెంచాలని శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూనిస్టు) సూచించారు.

వరంగల్ జిల్లా కొడగండ తాలూకాలో వడగండ్ల భీభత్సం వల్ల వేలాది రైతులు నష్టపోయారని శ్రీ యతిరాజారావు (ఇం.కాం) అన్నారు. ప్రజలు కడగండ్లను శ్రీ పి. జనార్దన్‌రెడ్డి (లోక్‌దళ్) శ్రీ పి. విఠల్‌రెడ్డి వివరిస్తూ, తక్షణ సహాయం అవసరమని చెప్పారు.

ఖమ్మం జిల్లాలో మిరపకాయ వడగండ్ల దెబ్బకు నష్టపోయారని సభ్యుడు శ్రీ ఎ. లక్ష్మయ్య చెప్పారు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి ఈ జిల్లాకు సహాయపడుతూ, ఈ నెల 11 నుంచి 12 వరకు మహబూబ్‌నగర్, విజయవాడ, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, కొరత అడ్డు రాదని అన్నారు.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట తాలూకాలో 20 గ్రామాలలో హిమపాతం వల్ల పత్తి తోటలు దెబ్బతిన్నాయని శ్రీ ఎం. జగన్నాథం (ఇం. కాం.) చెప్పారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇవ్వాలని కోరారు. ఆ తాలూకాలో 10 లంబాడీ తండాలు, 10 హరిజన కాలనీలు ప్రజలు నిలువ నీడ లేకుండా పోయారు. సుర్భిల నాటక కంపెనీ వారు బాగా నష్టపోయారని అని అన్నారు.

నిజామాబాద్ జిల్లా బోధన్ తాలూకాలో 10 గ్రామాలలో పంట దెబ్బతిన్నట్లు డాక్టర్ సుందరరామిరెడ్డి (ఇం. కాం.) చెప్పారు. ప్రభుత్వ సహాయాన్ని పెంచాలని శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూనిస్టు) సూచించారు.

వరంగల్ జిల్లా కొడగండ తాలూకాలో వడగండ్ల భీభత్సం వల్ల వేలాది రైతులు నష్టపోయారని శ్రీ యతిరాజారావు (ఇం.కాం) అన్నారు. ప్రజలు కడగండ్లను శ్రీ పి. జనార్దన్‌రెడ్డి (లోక్‌దళ్) శ్రీ పి. విఠల్‌రెడ్డి వివరిస్తూ, తక్షణ సహాయం అవసరమని చెప్పారు.

ఖమ్మం జిల్లాలో మిరపకాయ వడగండ్ల దెబ్బకు నష్టపోయారని సభ్యుడు శ్రీ ఎ. లక్ష్మయ్య చెప్పారు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి ఈ జిల్లాకు సహాయపడుతూ, ఈ నెల 11 నుంచి 12 వరకు మహబూబ్‌నగర్, విజయవాడ, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, కొరత అడ్డు రాదని అన్నారు.

రంగారెడ్డి, నెల్లూరు, ఒంగోలు జిల్లాలలో వడగండ్ల వాన పడ్డట్లు జిల్లా కలెక్టర్లు వేచిక పంపారని తెలిపారు.

వరంగల్ జిల్లాలో 3 తాలూకాలలో పంట దెబ్బతిన్నదని, 50 గుడిసెలు, 260 ఇళ్ళు దెబ్బతిన్నాయని అన్నారు. పనిపర్తి అనే గుడిసెపడి ఒక బాలిక మరణించిందని మూడు రైస్ మిల్లులు, రెండు పాటశాలలు దెబ్బతిన్నాయని అన్నారు.

వడగండ్ల వల్ల నష్టపోయిన వారికి ప్రత్యేక దృష్టితో సహాయం అందజేస్తామని, ఇళ్ళు మాఫీ చేస్తామని చెప్పారు. ఋణాలు, ఇళ్ళు రాయితీల గురించి లాభ స్వయంగా జిల్లా కలెక్టర్లతో చర్చిస్తానని అన్నారు.

సహకార కార్యక్రమాలు చర్చించడానికి అధికారులు, శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు పట్టు పట్టగా, సహాయం మొదట అందజేసి, అవసరమైతే అట్టి సమావేశం జరుపుతామని మంత్రి తెలిపారు. వడగండ్ల దెబ్బతిన్నవారికి సహకరించడానికి జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల అయ్యాయని అన్నారు.

ఆగస్టు 9 న పంచాయతీ ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17

రాష్ట్రంలో పంచాయితీ రాజ్ ఎన్నికలు వచ్చే ఆగస్టు 9వ తేదీన నిర్వహించాలని నిర్ణయించినట్లు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ పరాల శేషాచారం మంగళవారం సాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

సోమవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నట్లు ఆయన తెల్పారు. ఇదివరకు ఫిబ్రవరిలోగానే పంచాయితీ సంస్థల ఎన్నికలు జరుపాలని ప్రతిపాదించబడింది అయితే జనాభా లెక్కల సేకరణ ప్రస్తుత ఎన్నికలు జరుపవద్దని కేంద్రం సలహా లుచ్చి నట్లు శ్రీ శేషాచారం పేర్కొన్నారు.

వేసవిలో ఎన్నికలు జరుపడానికిలుకూలంగా వుండగలదని, అయితే రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలు అవాస్తవ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, దుర్భిక్ష నివారణ కార్యక్రమాల్లో ఎన్నికల వైపు మళ్లించరాదని, అందువల్ల ఆగస్టు మొదటి వారంలో పంచాయితీ సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు.

ప్రస్తుతంవున్న సర్పంచులు ఎన్నికలు జరిగే వరకు అవధులోపల కొనసాగుతారని మంత్రి అన్నారు. సమితి ఎన్నికలు జరిగే వరకు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు ఇతర అధికారులను పంచాయితీసమితి చైర్మన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని కూడా నిర్ణయించినట్లు శ్రీ శేషాచారం వివరించారు.

అంజయ్య ఏకగ్రీవ ఎన్నిక: ప్రతిపక్షాల ఆశ్చర్యం

హైదరాబాదు, మార్చి 17:
రహమాన్‌పేట లాండ్రీ, ఫిడా జనరల్ నుంచి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యకు పోటీగా ప్రతిపక్షాలు నిలబెట్టిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బాలాలుగా తన అభ్యర్థిత్వాన్ని విరమించుకోవడం రాజకీయరంగంలో సంచలనం కలిగించింది.

ప్రధాన ప్రతిపక్షాలయిన జనతా పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, లోక్‌దళ్, అర్బన్‌బ్లాక్ తదితరులు తిరస్కరించారు.

ఈ విషయ ప్రతిపక్షాలు అభ్యర్థులు రద్దుచేసి ఉండు జనతా పార్టీ తాలూకాలు శ్రీ నరసింహులుకు మద్దతు నివ్వాలని నిర్ణయించారు.

ప్రతిపక్షాల నుంచి టి. జి. సి. ప్రతిపక్షం జనతా దాయకులు శ్రీ . గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.

ఎమర్జెన్సీ తొలగించిన ప్రజలు నేడు ముఖ్యమంత్రి యే ప్రభుత్వాలను నామినేషన్లు తిరస్కరించడమే గర్హించదగిన అభ్యర్థుల పరిస్థితులని అయన అన్నారు.

పత్రికలకు సంబంధించి రాష్ట్రపతి (వ) భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వడం, అనగానే ఏదో జరిగినట్లుందని అయన మంగళవారం విలేకరులతో చెప్పారు.

రాష్ట్ర జనతా పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. జేసన్‌రావు ఒక ప్రకటనలో మండేహం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాల సమావేశం జరిగిన ఒక నిర్ణయం ఎన్నికలు జరుపడం ప్రకటన రహమాన్‌పేటనుంచి టి. జి. సి. నిరాలో జనతా, భారతీయ పక్షంలో కమ్యూనిస్టు పార్టీ, సిపిఐలో మార్క్సిస్టు పార్టీ అభ్యర్థులు నిలబెట్టాలని నిర్ణయం జరిగింది.

ప్రతిపక్షాలతో సంప్రదించకుండానే ఏ. జి. సి. రహమాన్‌పేటలో ఈ అభ్యర్థిని ఉపసంహరించడం ప్రజలను, ప్రతిపక్షాలను మోసగించడమేనని శ్రీ జేసన్‌రావు పేర్కొన్నారు.

రాజకీయాలో ప్రశ్నల కోసం పోరాడుతున్న, ప్రతిపక్షాలతో టి. జి. సి. ఉపసంహరించుకోవడం ఆశ్చర్యకరమని అయన అన్నారు.

రహమాన్‌పేట నుంచి శాసన సభ్యుడు ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య నిర్ణయించిన ఎన్నికలకు సహకరించడం అనివార్యంగా వుందని జనతా శాసనసభ పక్ష నాయకుడు శ్రీ ఎమ్.జైపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

నామినేషన్ దాఖలు లాభ రోజు నామినేషన్లు ఉపసంహరణకు ఉన్న అభ్యర్థులను ఎలా ఒప్పించారో అర్థం కావడం లేదని అయన మంగళవారం విలేకరులతో చెప్పారు.

ఈ పరిస్థితిని సాధించడానికి ముఖ్యమంత్రి అనుయాయులు ఉపయోగించిన పద్ధతులన్నీ సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు.

కుమార రాజకీయ ప్రతిష్ఠ కోసం అధికార పక్షం ఎంతటికైనా పెనుగులాడడానికి ఈ సంఘటన చక్కటి నిదర్శనమని అన్నారు.

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఉపసంహరించుకోవడం గురించి ప్రస్తావించగా, ఆ పార్టీ సహకారం చెప్పాలని శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. టి. జి. సి. అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనేది పైనుంచి జనతా పార్టీ పెట్టిన స్పష్టం చేయాలని చెప్పారు.

భారత్ ఆధిక్యత

లండన్, మార్చి 17:
భారత—న్యూజిలాండు జట్టుల నడ్డ జరుగుతున్న సూపర్ టెస్టు 4వరోజు ఆట ముగిసే సమయానికి భారత రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండు మొదటి ఇన్నింగ్స్ స్కోరు కంటె 69 పరుగులు ఆధిక్యంలో ఉంది.

రాజ్యసభకు 5 గురి నామినేషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 17:

రాష్ట్ర శాసనసభ నుంచి మూడు రాజ్యసభ స్థానాలకు జరగనున్న ఎన్నికలకు నామినేషన్లు దాఖలుకు ఆఖరు రోజు మంగళవారం నాటి వరకు నలుగురు నామినేషన్లు వేశారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య రాజీనామా వల్ల రాజ్యసభలో నిర్వచిన ఖాళీకి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం నామినేషన్లు వేయగా, శ్రీ చదలవాడ వెంకట్రావు వల్ల నిర్వచిన రాజ్యసభ ఖాళీకి శ్రీ కె. బాలసుబ్బారావు నామినేషన్ వేశారు. శ్రీ దేవిగళ్ల సత్యనారాయణ మృతి వల్ల నిర్వచిన ఖాళీ స్థానానికి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ ఎస్. తుంబీరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్లను బుధవారం పరిశీలిస్తారు.

ఢిల్లీనుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇలా తెలియ జేస్తున్నారు :—

ప్రధాని, పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి రాజ్యసభ ఉప ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థులుగా ఏపి నికి ఆంధ్ర విశ్వ విద్యాలయం మాజీవైస్ ఛాన్సలర్ శ్రీఅప్పారావును, రాష్ట్ర శాసన మండల సభ్యులు శ్రీ బాలసుబ్బారావును, కేంద్రాలాన్ నుంచి వెలువడే ఆంగ్లదిన పత్రిక మేనేజింగ్ ఎడిటర్ శ్రీ టి. చంద్రశేఖర రెడ్డిని ఎంపిక చేశారు.

ఇదు గంటల సేపు చర్చలు జరిపిన మీమట అమె ఈ నిర్ణయాలు తీసుకున్నారు. చర్చా సమయంలో ఎవరెవరిని ఎంపిక చేయాలనే విషయాన్ని అమె తరచు మనను మార్చుకుంటూ వచ్చారు.

అమె ఎంపిక చేసిన వ్యక్తులు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు. అంతేగాక ఇది ముఖ్యమంత్రి శ్రీఅంజయ్యకు వ్యక్తిగతంగా అమె ఆ ఇద్దరినీ పదవులనీ మంగళవారమే ఎంపిక బుజ్జిన శ్రీ ఇంద్రసేన రెడ్డి అధ్యక్షుల్వాన్ని శ్రీమతి గాంధి చేత అమోదింపచేయడం లేకపోయారు నిజానికి కొద్ది రోజుల క్రితం ఇందిరా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశమైనపుడు శ్రీఇంద్రసేన రెడ్డిని ఎంపిక చేసింది. కానీ బోర్డు ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థులలో రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు ఒక్కరు కూడా లేరని శ్రీమతి గాంధికి గిట్టక విజ్ఞప్తి చేయడం జరిగింది. పార్టీ పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తిరగదోడారు.

శ్రీమతి గాంధి నిన్న రాత్రి రాయలసీమకు చెందిన నలుగురు నేతలను పిలిపించి మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీఆదినారాయణ రెడ్డిని ఎంపిక చేశారు ఒక దశలో అనూహ్యంగా వి. వి. వెంకటేశంను ఎంపిక చేయడమైనది నిర్ణయించారు. అయితే చివరకు అమె ఆ ఇద్దరినీ వదిలివేసి మంగళవారమే ఎంపిక చేయడం జరిగింది.



"నను సంతోషంగా ఉన్నాడు దానికి కారణం ఏమిటంటే- ఇవి మూడు రోజులు కదా! మా అమ్మాయి పెళ్ళిగురించి అలోచించక్కర్లేదు!"

వచ్చే ఏడు 104 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి

ఆంధ్రప్రతిక ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 17:

1981—82 వ సంవత్సరానికి 104 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించినట్లు వ్యవసాయశాఖా మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు నేడు శాసనసభలో తమ శాఖ పద్దులపై ప్రతిపాదనలను ప్రవేశపెడుతూ తెలిపారు. వచ్చేఏటికి వరి, నాలుగున్నర లక్షల టన్నుల, మొక్కజొన్న 1350 వేల టన్నుల జొన్న, రాగి 138 లక్షల టన్నుల, సజ్జలు 16 లక్షల 40 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు.

81—82 కి రు. 9428.53 లక్షలకు మంత్రి పద్దులను సవరించారు. ఈ మొత్తంలో కేంద్ర ప్రతిపాదిత ఎరువులతో సహా ప్రణాళికేతరం క్రింద రు. 4720.21 లక్షలు ప్రణాళికేతరం క్రింద రు. 708.32 లక్షలు ఉన్నాయి.

80—81 ఆశాజనకంగా ప్రారంభమయిన అనావృష్టి పల్లపు, శీకాకుళం జిల్లాలో సరదల వలను పంటల బాగా దెబ్బ తిన్నాయనీ, అయితే ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలవల రూ. ఏడాది వందలకల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తికాగల వని విశ్వసిస్తున్నామనీ, రబీపంట కాలంలో 30 లక్షల టన్నుల ధాన్యాలు పండగలవనీ చెప్పారు.

వచ్చే ఏడాది ఉత్పత్తి లక్ష్యాలనుసాధించడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను మంత్రి వివరిస్తూ, దాదాపు పదివేల టన్నుల అధిక దిగుబడి రకాల విత్తనాలను సంపిణీ చేయగలమన్నారు.

ఎరువులనుప్రస్తావించి, కేంద్రసహాయంలో రసాయనిక ఎరువుల వినియోగం క్రమంగా పెరుగుతోందనీ, ఆతోలా, నైట్రోలియం బ్యూడీన్ ఆర్కే, ఆతోలా, నైట్రోలియం వంటి జీవసంబంధమయిన ఎరువులను అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం అరంభించాలని సంకల్పించబడింది. కేంద్ర సహాయంతో రాష్ట్రంలో మరింత లవణ గనులను ఉత్పత్తి చేయాలని భావించబడింది, ఐదు కోస్తా జిల్లాలలోని పిలాలలో వేసిండి పూలపుసిన యూరియామాను ఉపయోగించి ప్రదర్శనలు జరపాలని నిర్ణయించామన్నారు

పాగాసా అభివృద్ధిని వివరిస్తూ, సిమాటిక్ తక్కువగా వున్న పాగాసాకే గిరాకీ ఉన్నదని. ఎర్రసేలలో వండే శీ పంటకు ఎక్కువ ప్రోత్సాహాలను ఇవ్వదలిచామనిమంత్రి చెప్పారు. రైతులకు ఇబ్బందికలగకుండా ఉండేందుకు గాను మార్కెట్‌కు వచ్చిన పంటలను కొనడానికి అధికారులు తగిచర్యలు తీసుకున్నారని కూడా ఆయనచెప్పారు.

మోజు విలువ లక్షన్నర రూపాయలు

బొంబాయి, మార్చి 17:

స్థానిక హోటల్ యజమాని మనసు పడి ఒక అమ్మాయిని పెళ్ళి చేసుకుని లక్షన్నర రూపాయల విలువైన నామం పెట్టించుకున్నాడు.

అవడానికి అతను పెద్ద హోటల్ యజమానే. క్షమార్లను ఆకర్షించడానికి ఆర్కెస్ట్రా కూడా వుంది అందులో. అదుగో ఆ సుందర్యంగానే రాజకుమార్ అనే వాడు 'పాటగాడు'గా హోటల్‌లో పనిచేసేవాడు.

ఎదురు రాజకుమార్ ఒక రాజకుమారి లాంటి అమ్మాయిని వెంట బెట్టుకు వచ్చి, 'నా స్నేహితురాలు' అంటూ యజమానికి పరిచయం చేశాడు ఒకసారి.

తర్వాత అపలు కథ మొదలైంది. తన్‌సిమ్ అనే ఆ పిల్లను చూసి చిత్తయిపోయాడు హోటల్ యజమాని. రాజకుమార్ ప్రమేయం పరిగా లేదని అతన్ని ఉద్యోగం నుంచి తీసివేశాడు. ఆతర్వాత ఆగమ్లో హోటల్ యజమాని తన్‌సిమ్‌ను పెళ్ళి చేసుకున్నాడు.

పెళ్ళి అయిన తర్వాత తన్‌సిమ్ ఇంటికి రోజుగా రావడం మొదలైంది. అర్ధరాత్రి, అపరాత్రి ఇల్లు చేరుకునేది. చివరకు గత డిసెంబరులో ఒక శుభ ముహూర్తాన లక్షన్నర రూపాయల నగలతో అదృశ్యమయింది.

ఇంత జరిగిన తర్వాత హోటల్ యజమాని పోలీసులకు పిర్యాదు చేస్తే లేరిందేమిటీ అంటే, రాజకుమార్ —తన్‌సిమ్ మొగుడూ పెళ్ళాలని. ఈ జంట ఇంకా పోలీసులకు చిక్కలేదు.

హరిజన, గిరిజనుల కోసం ఏటా 2 లక్షల ఇళ్ళు నిర్మాణం

ఆంధ్రప్రతిక ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 17:

హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు ఏటా 2 లక్షల ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం మరుసుగా అమలు చేస్తుందని, వారికి పక్కా ఇళ్లు నిర్మించేందుకు ఇంటికి రూ. 5 వేల వంతున ఖర్చు కాగలదని, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావు మంగళవారం శాసన సభలో ప్రకటించారు.

తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు శ్రీ రంగారావు సమాధానమిస్తూ ఈ ఏడాది నివేశన స్థలాల నిమిత్తం రూ. 10 కోట్లు కేటాయించ బడినప్పటికీ, అదివరకుమొత్తాలు కూడా మంజూరవుతున్నట్లు వెల్లడించారు.

శ్రీ ఏ. తిమ్మారెడ్డి అధ్యక్ష స్థానంలో వున్నారు.

శ్రీ రంగారావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, అస్పృశ్యత నిర్మూలనకు ప్రజల ప్రవృత్తిలో మార్పు రావాలని అన్నారు.

వచ్చే ఏడాది 200 మంది 300 వరకు అదివరకు వసతి గృహాలను సాంఘిక సంక్షేమం క్రింద ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ రంగారావు పేర్కొన్నారు. పట్టాలకు దళిత వారిగా స్వంత భవనాలు నిర్మించ మనకిట్లు ఆయన తెల్పారు.

ప్రస్తుతి హరిజన, గిరిజన, మొక్కబడిన తరగతులకు కళాశాల స్థాయిలో ప్రత్యేక బోధన కేంద్రాలు ఏర్పాటు చేయబడినవని, ఈ సౌకర్యాన్ని ఉన్నత పాఠశాలకు కూడా విస్తరించ జేయాలని యోచిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

వికలాంగులకు ప్రత్యేక ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ రంగారావు చెప్పారు. వంచాయితీ రాజ్యసంస్థలో హరిజన, గిరిజనులకు ప్రత్యేక స్థానాలు కేటాయించ బడినవని ఆయన అన్నారు.

హరిజనులకు సాంఘిక దుస్థితి తొలగిస్తగాని, వారు పురోభివృద్ధి సాధించ కాలరని ఆయన వివరించారు. ఇళ్ల స్థలాలు పట్టాలయిన్చే సందర్భాల్లో స్త్రీలకుప్రాధాన్యత అవసరతలను తొలగించ నున్నట్లు ఆయన చెప్పారు.

అనంతరం సభవారు సాంఘిక సంక్షేమ పద్దులను ఆమోదించారు.

అంతకుముందు సాంఘిక సంక్షేమం, గిరిజన, మొక్కబడిన తరగతులు, మహిళా శిశు సంక్షేమ శాఖ పద్దులపై చర్చను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం. వేంకటేశ్వర్లు, అర్థిక వ్యత్యాసాలు, కులతత్వాలు పెరగడం వల్ల వివారం తెలియచ్చారు. భూసంస్కరణల చట్టం గట్టిగా అమలు చేసి, మిగులు భూమి పేదలకు సంపిణీ చేస్తేగాని వ్యత్యాసాలు తొలగవని, ఆయన హెచ్చరించారు.

భూసంస్కరణలు అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చట్ట బద్ధంగా అధికారులను నియమించడం, ఎన్ని ఎకరాలు మిగులు భూమి వున్నదీ ఎప్పటికప్పుడు తెలియచేయాలని శ్రీ వేంకటేశ్వర్లు సూచించారు. ఉద్యోగాల్లో హరిజన, గిరిజనులకు కేటాయించబడిన స్థానాలను, జోనల్ పద్ధతితో నిమిత్తం లేకుండా భర్తీ చేయాలని ఆయన కోరారు.

అస్పృశ్యతా నివారణ చట్టాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పాలక పక్షం వినియోగించడాన్ని శ్రీ వేంకటేశ్వర్లు విమర్శించారు. హరిజనులకు నివేశన స్థలాల పేరులో భూస్వాములకు చెందే ఉత్తర్వులు ఇస్తున్న ప్రభుత్వ దోరణిని ఆయన నిరసించారు. హరిజన, గిరిజన, మొక్కబడిన తరగతుల సంక్షేమాన్ని మరేందుకు ఒక మంత్రి వుండాలని, మహిళా శిశుసంక్షేమానికి ప్రత్యేక మంత్రి వుండవచ్చని శ్రీ వేంకటేశ్వర్లు పేర్కొన్నారు.

విశాఖ జింక్ ఫాక్టరీకి విద్యుచ్ఛక్తి సప్లయి నిలిపివేత: ఉత్పత్తి నష్టం

విశాఖపట్టణం, మార్చి 17:

ప్రభుత్వ యాజమాన్యంలోగల హిందూస్థాన్ జింక్ కర్మాగారంలో విద్యుచ్ఛక్తి సరఫరా కోసివేత ప్రతిలంగా మార్చి 11 నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. కార్మికసంఘం కార్యదర్శి శ్రీ అప్పారావు ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడించారు.

విద్యుచ్ఛక్తి ప్రతినిధి ఒకరు ఫాక్టరీ యాజమాన్యం రు. 287 లక్షల పైగా బకాయిలు పడిందంటూ మళ్లీ నిలిపివేయబడిందని, ఎన్ని నోటీసు లిచ్చినా బకాయిలు చెల్లించలేదని చెప్పారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి అధికారుల ఆదేశాల మేరకు మార్చి 11 నుంచి మళ్లీ నిలిపి వేశామన్నారు.

ఫాక్టరీ ఉత్పత్తిదారులెవరూ ముయాయికి అందుబాటులో లేనందున వారి అభిప్రాయం వేలుసుకునే వీలు పలిగలేదు.

ఉత్పత్తి నిలిచి పోయింది. గనుక యాజమాన్యం లేఆఫ్ ప్రకటించవచ్చని శ్రీ అప్పారావు తమ అందోళన వెల్లడించారు ముఖ్యమంత్రి వెంటనే కల్పించుకోవాలని కోరారు.

సరఫరా నిలిపేత ప్రతిలంగా ఫాక్టరీ ఉద్యోగుల కాలనీలో 400 ఇండ్లకు విద్యుచ్ఛక్తి సరఫరా ఆగిపోయిందని, వాటిలో బాలురు వారు పిలు, విద్యుచ్ఛక్తి లేక ఎప్పటిలు పడుతున్నారని యాజమాన్యానికి పన్నిపాతలయిన వారు చెప్పారు. ఈ వ్యవహారమంతా ప్రభుత్వ పరిశీలనలో వుండగా విద్యుచ్ఛక్తిని ఇలా ప్రవర్తించడం నిరంకుశమని అన్నారు. పరిస్థితి ఇలా కొనసాగితే లేఆఫ్ సంభవమని హెచ్చరించారు. కోట్ల రూపాయలకు దిగుమతి చేసుకున్నయంత్రాలను వినియోగించకపోతే అవి పాడైపోతాయని నూచించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌పై ఆరోపణలు

ఆంధ్రప్రతిక ప్రతినిధి

హైదరాబాదు, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌ను బర్తరఫ్ చేయాలని మార్క్సిస్టు శాసనసభా పక్షం ఉప నాయకుడు శ్రీ ఎం. వేంకటేశ్వర్లు మంగళవారం శాసనసభలో డిమాండు చేశారు.

సహకార, అటవీ, వ్యవసాయ, పశుసంవర్ధక, పశుసంరక్షణ, పశుగణాభివృద్ధి శాఖల పద్దులపై ప్రతిపాదనలపై చర్చను ప్రారంభిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు.

వైస్ ఛాన్సలర్ అనేక కుంభకోణాలకు పాల్పడ్డాడని, భూస్వాముల మిగులు భూములు అమ్మించి సంస్థగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని దిగజార్చాడని ఆరోపించారు.

జవహర్లాలు వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని పశ్చిమ బెంగాల్ జిల్లాలోని తన స్వగ్రామం సుల్తాకు తరలించాడు. పరిశోధనా కేంద్రం కింద వైస్ ఛాన్సలర్‌కు చెందిన 150 ఎకరాల మామిడి తోట వుంది. మారుమూల గ్రామంలో ఇట్టి కేంద్రం అవసరం ఏముందని అని శ్రీ వేంకటేశ్వర్లు ప్రశ్నించారు. మిగులు భూమి చట్టబద్ధంగా అమ్ముకోవడానికే మధ్యలోనే ఈ కేంద్రం పెట్టించాడని మీరిస్తారు.

విశ్వవిద్యాలయ నిధులు కోట్లు దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమ ట్రస్టు అనే సంస్థ భూస్వాముల సంక్షేమ సంస్థ అని, ఈ సంస్థ విశ్వవిద్యాలయాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నదని మార్క్సిస్టు సభ్యుడు అన్నారు.

లనేమందిని లక్షణంగా నియమించాడనీ ఆరోపించారు.

వ్యవసాయ పద్ధతులపై ప్రసంగిస్తూ, వరులు, విత్తనాలు ఇతర ఉపకరణాలు రైతులకు మే నెలలోనే సరఫరా చేయాలని సూచించారు. తువికకు పరిక్షమును జాతీయం చేయాలని, ప్రతి నూరు ఆకులకు 15 పైసలు చెల్లించాలని కోరారు.

సహకార శాఖలో ఎక్కడా లేనంత నిధుల దుర్వినియోగం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాదు సమీపంలో ఇందిరా సహకార సంఘం వ్యవహారంలో మంత్రి శ్రీ హనుమంతరావు (గీవారి రు. 11 లక్షలు దుర్వినియోగం చేశాడని, విచారణ జరిగినా చర్య తీసుకోలేదని శ్రీ వేంకటేశ్వర్లు నిందించారు. శ్రీ హనుమంతరావుని మంత్రివర్గం నుంచి తొలగించాలని కోరారు.

సహకార సంఘాలకు 12 పిళ్లుగా ఎన్నికలు లేనందున అధికార నిరంకుశత్వం ప్రబలిపోయిందని విమర్శించారు.

శ్రీ జెన్నారెడ్డి మనోహర్‌రెడ్డి అధికారులు, మంత్రులు భూస్వాములతో కలసి వరంగల్ జిల్లాలో అడవులను కొట్టేస్తున్నారని, అడవుల భూములు అమ్ముకున్నారని ఆరోపించారు. రెండు క్షరపుల్లలు లేగుకెత్తే లంబాడీలను ఇట్టంచే ప్రభుత్వం, రోజుకు రు. 30 వేల కలపను అక్రమంగా మహబూబాబాద్ నుంచి రవాణా చేస్తున్నా, పట్టించుకోవడం లేదని అన్నారు. గందపు చెక్క దొంగ రవాణాల లిక్విడేషన్ కోరారు.

ఈ పద్దులపై మాట్లాడిన శ్రీ పి. గంగారెడ్డి, తదితరులు కూడా చర్చలో పాల్గొన్నారు.

మేలో జనతా దక్షిణ ప్రాంత సమావేశం

హైదరాబాదు, మార్చి 17:

వచ్చే మే నెల 2, 3 తేదీలలో బెంగుళూరులో జనతా పార్టీ దక్షిణ భారతదేశ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ నాయకుడు, హోంశాఖ కేంద్ర మంత్రి శ్రీ ఎమ్. ఎస్. గురుపాదస్వామి ఇక్కడ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలేకాకుండా గోవా, దమన్, దియ్యు, పాండిచేరీలు కూడా ఈ సమావేశంలో పాల్గొంటాయని, దక్షిణ భారతదేశంలో కూడా పార్టీని పటిష్టం చేయడమే ఈ సమావేశం లక్ష్యమని ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు.

దేశం రాజకీయ, ఆర్థిక అంశాలకు ప్రాధాన్యమిస్తున్న కారణంగా రాజకీయ పార్టీల పునాదులు చాలా బలహీనంగా ఉన్నాయని, జనతా పార్టీ ఈ పరిస్థితిని మెరుగు పరచుకోవడానికి కులం, వరకట్నం, హరిజనులపై అత్యాచారాలు వగైరా సాంఘిక అంశాలను కూడా చేపట్టి వాటికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తుందని ఆయన చెప్పారు.

మే నెలలో మూడు రోజులపాటు యువ జనతా సమావేశాలు కూడా జరుగుతాయని ఆయన చెప్పారు.

ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు శ్రీ మొరార్జీ దేశాయి, ఈ నెల 28 నుంచి 5 రోజులపాటు పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ రాష్ట్రంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు.

రాజకీయరంగం నుంచి శ్రీమతి ఇందిరా గాంధి నిష్క్రమించిన మధుక్షణం కాంగ్రెస్ (ఐ) పార్టీ ఉనికి కోల్పోతుందని గురుపాదస్వామి అన్నారు.

అమె నిష్క్రమణ తరువాత వివిధ పార్టీల పునరేకీకరణ కూడా తథ్యమని ఆయన జోస్యం చెప్పారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీ ఒక తెగ మాత్రమే నని, నాయకుడు వెళ్లిపోయిన వెంటనే తెగ కూడా అదృశ్యమై పోతుందని ఆయన వివరించారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీ కూడా త్వరలో తన ఉనికిని కోల్పోయే పరిస్థితి నిర్మవుతుందని ఆయన చెప్పారు.

పాలించవి ప్రభుత్వం: జార్జి విమర్శ

నాగపూర్, మార్చి 17:

కేంద్రంలో ప్రస్తుతం వున్న ప్రభుత్వాన్ని 'పాలించని ప్రభుత్వం'గా లోకదళ్‌నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అభివర్ణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి దోరణిలో మార్పు రాలేదని, పార్లమెంటు పట్ల ఆమెకు ఏమాత్రం ఆసక్తి లేదని ఆయన ఇక్కడ ఒక వార్తా గోష్ఠిలో వ్యాఖ్యానించారు. శ్రీమతి గాంధి రోజూ లోక్ సభకు రెండుగంటలకు మించి హాజరుకావని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

సింధ్ హైకోర్టులో బేగం భుట్టో పిటిషన్

కరాచి, మార్చి 17: పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ భుట్టో భార్య నస్రత్‌భుట్టో తన డిటెన్షన్‌ను సవాలు చేస్తూ, సింధ్‌హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

24వ తేదీన ఈ పిటిషన్ విచారణకు వస్తుంది.

హరిజన వాడలలో పాఠశాలల స్థాపనకు ప్రత్యేక నిధులు

హైదరాబాదు, మార్చి 17:

హరిజనవాడలలో పాఠశాలలను ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తుందని విద్యామంత్రి శ్రీ టి. వెంకట్రాంరెడ్డి శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలేని హరిజనవాడలు 466 ఉన్నాయని ఆయన చెప్పారు. 1980—81 లో పాఠశాలలు లేని హరిజన వాడలలో 22 పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని, 1981—82లో 11 పాఠశాలలు ప్రారంభించబడతాయని ఆయన తెలిపారు.

సభాపతి శ్రీ కె. ప్రభాకరరావు ఆయనకు అడ్డు తగిలి, ఈ లెక్కన హరిజనవాడలన్నిటిలో పాఠశాలలు పెట్టడానికి ఎంతకాలం పడుతుందని నిష్కర్షకోరారు. ఈ అంశానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

రూపాయి విలువ తగ్గింపు

బొంబాయి, మార్చి 17:

రిజర్వు బాంకు రూపాయి— పౌండు స్టెర్లింగ్ మారకంలో రూపాయి విలువను 0.82 శాతం తగ్గించింది. బట్వాడా నిమిత్తం క్రొత్త రేట్లు ఇలా వుంటాయి:

కొనుగోలు: స్టెర్లింగుకు రు. 18.45పై.

అమ్మకం: స్టెర్లింగుకు రు. 15.35పై.

విదేశాల్లో ప్రైవేటు కంపెనీలకాంట్రాక్టులు

న్యూఢిల్లీ, మార్చి 17:

భారతదేశంలోని ప్రైవేటు కంపెనీలు విదేశాలలో సుమారు 2492 కోట్ల రూపాయల వ్యయంతో 128 నిర్మాణ కార్యక్రమాలను చేపట్టాయి.

ప్రైవేటు కంపెనీలు చేపట్టిన 128 పనులలో 77 భవన నిర్మాణాలు, 24 రోడ్డు ఎంబాంక్‌మెంటులు, ఒక టీవీ పారుదల ప్రాజెక్టు నిర్మాణం కూడా ఉన్నాయి. హి. స.]

బంధీలవిడుదల్లో జాప్యానికి రష్యా బాధ్యత: అమెరికా ఆరోపణ

వాషింగ్టన్, మార్చి 17:

తమ 2వ తేదీన జరిగిన హైజాకింగ్ 13 రోజుల వరకు పరిష్కారం కాకుండా జాప్యం జరగడంలో రష్యాకు కొంత బాధ్యత ఉందని అమెరికా ఆరోపించింది.

ఈ బాధ్యత మండి రష్యా ఎలా తప్పించుకుంటుందో అర్థం కాదని అమెరికా విదేశాంగ శాఖ అధికారి అన్నారు.

దారి మళ్లించిన విమానం 6 రోజులు కాబూల్‌లోనే ఉంది. అఫ్ఘనిస్తాన్‌పై పలుకుబడి గల రష్యా ఈ సమస్యను పరిష్కరించడానికి ఏ ప్రయత్నం చేయలేదని, ఆయన అన్నారు.

దారి మళ్లించిన 10 రోజుల తరవాత గాని రష్యా హైజాకింగ్ సంఘటనపై ప్రకటన చేయలేదని, హైజాకర్లకు ఆయుధాలు కాబూల్‌లోనే అంది ఉంటాయని ఆయన అన్నారు.

"పిస్తోళ్లతో దిగారు, మెషిన్ గన్నులతో మాయమైనారు రని ఆయన చెప్పారు.

అసలు హైజాకర్లతో జరిపారాలు నడపడానికి మొదటే అఫ్ఘనిస్తాన్, పాకిస్తానీయులకు అనుమతిని ఇవ్వలేమని ఏది జరిగినా అఫ్ఘనిస్థాన్ అధికారులద్వారానే జరగాలని వారన్నటు విదేశాంగశాఖ అధికారి చెప్పారు.

జరిగిన దానికంతా పాకిస్తానుదే బాధ్యత అని అఫ్ఘన్ నాయకుడు బర్బిక్ కర్మాల్ ఆదేశాన్ని మెచ్చుకున్నారు.

సిరియా ఆశ్రయం ఇవ్వదు

బేరూట్, మార్చి 17:

పాకిస్తాన్ విమానాన్ని దారి మళ్లించిన ముగురు హైజాకర్లకు సిరియా ఆశ్రయం ఇవ్వదు. ప్రస్తుతం రాజకీయంగా ఆశ్రయం ఇవ్వనా వారు నారిష మొచిన దేశానికి వెళవచ్చు. మిగతా 54 రాజకీయ ఖైదీలకు ఆశ్రయం అడుగుతే సిరియా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

హాలు జాకర్ అరెస్టుకు వారంటు

కరాచి, మార్చి 17:

హైజాకింగ్ యత్నంలో రికార్డు పృష్ఠించిన మూలాలను ట్రేస్‌ను అరెస్టు చేయవలసిందిగా మేజిస్ట్రేట్ కోర్టు వారంటు ఇచ్చింది.

మాజీ జాతీయ సమైక్య సంఘటన పార్టీ ప్రతిపక్ష నాయకుల ఇస్లామాబాద్ ఇంట్లో బాంబును విసిరినందుకు ఈ అరెస్టు వారంటు ఇవ్వడమైంది. హైజాకింగ్ చేసినప్పుడు ట్రేస్ పేరు మహ్మదు అయుబ్ అని మార్చి పెట్టుకున్నారు.

లారీ ప్రమాదం : 4 గురి మృతి

బెంగుళూరు, మార్చి 17:

ఈ సమీపంలోని చుస్టీర్ పటాలో ఒక లారీ తలక్రిందులై నిప్పుఅంటుకోవడంతో నలుగురు మరణించారు. మరో 43 మంది గాయపడ్డారు.

వీరు ఒక దేవాలయ ఉత్సవాన్ని చూడ్డానికి వెళ్తున్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మార్చి 17:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈవిధంగా ఉన్నాయి —

బియ్యం క్వింటాలు:

సాంబారు [కొత్తవి] 1వరకం	రు.	240.00
పాతవి 1వ రకం	రు.	320.00
జొన్నలు:—		
ఎర్రవి	రు.	132.00
తెల్లవి	రు.	185.00
మొక్కజొన్న	రు.	128.00
రాగులు	రు.	134.00
సజ్జలు	రు.	113.00
గోధుమలు బస్తా	రు.	225.00
పప్పులు	రు.	190.00
శనగలు	రు.	385.00
ఆముదాలు	రు.	275.00
పసుపుకొమ్ములుపట్టి రకం	రు.	290.00
పెసుగు రకం	రు.	210.00
ఫుల్లయాలు	రు.	550.00
చింతపండు	రు.	520.00
మిర్చి [మేలురకం]	రు.	800.00

కూరగాయలు 10కిలోలవెల

మీరాలంమండి:—

ఆలుగడ్డలు	రు.	10.50
టమాటోలు	రు.	4.00
బెండకాయలు	రు.	10.00
ఎండకాయలు	రు.	7.00
ఎర్రమిర్చి	రు.	18.00

జంట నగరాలలో సినిమాలు

తెలుగు : అగ్నిపూలు—తారకరామా 35, శామ్, మిథున్, పాలధైన, శ్రీదేవి. ప్రేమాభిషేకం—సుదర్శన్35, అంజలి. సంగమంగ—సంధ్య 70. రామబాణం— జగత్, జేబు దొంగ—కాదు. ప్రేమపిచ్చి— ప్రభాత్35. తోడుదొంగలు— మజెస్టిక్ 70. సర్దార్ పాపారాయుడు—నోబుల్. సుందరి—మీరా, చిత్రాణి. గోవిందరామస్వామి—నర్తకి. మామాఅల్లుళ్ల సవాల్—బసంత్. పూరికిమొనగాడు—వెంకటేశ్ 70. శ్రీకాకుళం ఆంధ్ర మహిమ్నుల కథ— సెలెక్ట్. పండంటి జీవితం— రమ్ రియోటర్, సత్యం 70. సర్కస్ రాముడు— బాలాజీ. ఆకలిరాజ్యం— శాంతి. శతభేదయం— సాగర్. మరుదేవుడు—సంగం, అలంకార్. మోసగాడు— రాజ్యశ్రీ.

హిందీ : బర్‌సాత్‌కి ఏక్ రాత్—నవరంగ్, ప్రశాంత్, సుధ, స్కైలైన్, శ్రీరమణ 70, గోకుల్. క్రాంతి—వెంకటరమణ 70, ఆశా. నటరాజ, మురళ్ళా—రామకృష్ణ 35. లవ్ స్టోరి—రామకృష్ణ 70, తాజ, శారజ. దాగ్—జమ్మల్. సి. ఐ. డి. 909— జియా, మేరే బిందాస్ మేరే దోస్త్—అంబ 70. లవ్ ఇన్ టోక్యో—మినర్వ. సుభాగ్— కల్పన. షాన్—సంతోష్ 40. దిల్ అస్సా ప్రేత్ పరాయ్— అశోక్. నాఖారు— రాయల్, పంజాబ్ పతిత—మినిపాలస్. దోస్తానా— ప్రభాత్70. దిల్ హీ తో హై— లత. తోడీసే జీనేకా— సుభాష్. చాల్ దేర్షన్—అల్కా. రామ్ బలరామ్—దిల్‌షాద్. సిదిన్ సాన్‌కా—శోభన. గంగాకా సింగంద్— మనోహర్. మధుమతి— కృష్ణ. మేరాగాన్ మేరా దేశ్—ప్రకాశ్. నిర్భయ సాంబ బా—శ్రీకృష్ణ. చిత్రమందిర్.

ఇంగ్లీషు : నో బడీ లవ్స్ మీ ఎవర్—క్రాంతి గ్రాండ్ అండ్ ఆడిటోరియం—పవన్ 35 "ఆలీసూ"—లిబర్టీ. జస్ట్ ఫ్రెండ్ ఇన్ పారడైజ్— పరేహన్ 70. పాపర్స్—సంగీత్ 70. ది కారిచెస్ ఫాక్స్—సుధ 35 ది లాస్ట్ రిమేక్ ఆఫ్ బ్యాగ్డ్— స్టెర్లింగ్ 35. 35. సన్‌జింజ ఇన్ ఏ తాండం—ప్లాజా. సూపర్— టివోలి. బుల్లెట్ ట్రయిన్—శ్రీనివాస 35 ది మాన్ విత్ ది గోల్డెన్ గన్—కోరో సినిమా సెవెన్ బ్రైడ్స్ సెవెన్ —ఆనంద్. ది టిక్ టిక్ బాగ్దాద్—అమరావతి 70.

మలయాళం : బిట్ లెడీ వాంటెడ్—లైట్‌హౌస్ సెప్పి కేసే లేడీ—క్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు : ఆడపడుచు—మీనా. సువర్ణ సుందరి—లక్ష్మి 70. జయసింహ—వెంకటేశ్ 70. కళ్యాణప్రాప్తిరస్తు—సుదర్శన్ 35 కొండచిలువరాజు—హరిహరన్70. మాయామాయి—మనోహర్. పూరికి మొనగాడు—మంజు. స్వామియే శరణం అయ్యప్ప—అంజలి. సుభాష్. ఆకలిరాజ్యం — నటరాజ. నా మొగుడు [బ్యూటిఫుల్] — రాజేశ్వర్, ప్రభాత్ 70. నరికిపుచ్చుబాలు—అజంతా, పద్మనాభుడు—శ్రీదేవి. సంసారం—కల్పన. ఆడకల్లు—బాలాజీ. మిత్రమ్మ—పరడైజ్. జ. అల్లారిముద్దుగాడు—బసంత్. జీవితం— నర్తకి. ఎత్తుకు పైఎత్తు— శ్రీకాంతి. లక్ష్మీపుత్రుడు—వెంకట రమణ 70. నూనెపూసిన పహనీయుడు— అమరావతి70. త్రిపుర్లారుని యుద్ధం—శాంతి. పేదవాడి పేదలు—ప్రభాత్ 35. నాకూ స్వాతంత్రం వచ్చింది—సాగర్. అలావుద్దీన్ అద్భుత దీపం—సుభాష్.

హిందీ : లవ్‌స్టోరి—సంగీత్ 70. నూన్ అభిమాన్—నవ్య 35. బన్‌పాత్‌కా తరాజు—సంతోష్ 70. ఇమాంద్—లిబర్టీ. శేర్‌కీలాకా—దిల్‌షాద్. అందాజ—అశోక్. నాగిన్—అనంద్ అందీ—జమ్మూద్. జిగిరోన్— కిషోర్. కాలన్—నవరంగ్. ఉస్కార్—సుదర్శన్70.

మలయాళం : సెప్పిపోనివూన్—షహీన్35. సెప్పి కేకేలేడీ—శ్రీనివాస 35.

పాలకుల ప్రవర్తనపై ఆర్థికమంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, మార్చి 17:

అందు బాంకుల డైరెక్టర్లు ఒకరికొకరు రుణాలు మంజూరు చేసుకుంటున్న విషయం నిజమేనని ఆర్థికమంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ మంగళవారం వాడు రాజ్యసభలో చెప్పారు.

ఈ అయిదు బాంకుల్లో నలుగురు జాతీయ బాంకులు, రెండు ప్రైవేటు బాంకులనాని, బాంకింగ్ వ్యవహారాలకు అనుగుణంగానే రుణాలు ఇచ్చుకోవడం జరుగుతున్నా, ఇది పైకి తెలివిరుద్ధమైన పని అని అని ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థికమంత్రి చెప్పారు.

ఈ వ్యవహారాన్ని రిజర్వు బాంకు అయా బాంకుల డైరెక్టర్ల బోర్డుల దృష్టికి తీసుకువచ్చి, సమాధానం కోరిందనికూడా ఆయన తెలిపారు.

బాంకులు పేర్లు ఇవి : పంజాబ్‌నేషనల్ బాంక్, లక్ష్మీ కమర్షియల్ బాంక్, న్యూబాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బాంక్, కామర్స్ అండ్ రేడర్స్ బాంక్.

ఈ బాంకుల నవి తీరు, ముఖ్యంగాపంజాబ్ అండ్ సింధ్‌బాంక్ నవితీరు గురించి ఆర్థిక మంత్రి సమాధానం సరికి తృప్తికలిగించ లేదు. ఢిల్లీ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఈ బాంకు చైర్మన్ శ్రీ ఇందర్‌జీత్‌సింగ్, ఇతర డైరెక్టర్లపై మోసం వ్యవహారం స

మద్రాస్లు మార్కెట్

వేరుసెనగ హెచ్చు రాకడ: నూనెల దరలు తగ్గుదల

మద్రాసు, మార్చి 16: గడచిన 15 రోజుల్లో దక్షిణార్కాటు, ఉత్తరార్కాటు మార్కెట్లకు వేరు సెనగ ముమ్మరంగా రావడం ఆరంభమయింది. 100 టన్నుల నుండి అది 1000 టన్నులకు పెరిగింది. బస్తాకు రు. 70—75 వంతున ధరలు తగ్గాయి. 80 కె. జి. ల బస్తా రు.460—470 ల ధర నుండి రు.390—395 లకు తగ్గింది.

కాయ ధరలు తగ్గడం, పరుకు హెచ్చుగా రావడంలో నూనె ధర కూడా గత వారంలో తగ్గింది. క్రిందటి శనివారం క్వింటాలు రు. 1250 లు ఉన్న ధర ఈ శుక్రవారం రు. 1150 లకు తగ్గింది. గత 15 రోజులలో వేరుసెనగ నూనె ధర మొత్తంమీద క్వింటాలుకు రు. 175 లు తగ్గింది.

గత శనివారం రు. 1250 లు ఉన్న వేరుశనగ నూనె ధర సోమవారం వాటికి రు. 1230 లు అయింది. ఆ తర్వాత మరో రు. 30 లు తగ్గింది. బుధ గురు వారాల్లో కూడా ఆ ధర నిలకడగా ఉంది. శుక్రవారం ఉదయం రు. 1190 లు కూడా అయింది. అయితే కొనుగోలు దార్లు ఇంకా తక్కువ ధరకు చేశారు. రు. 1175 ల ధర మీద 114 క్వింటాలుల కొనుగోలు (వారం కోజుల తర్వాత సరఫరాకు) జరిగింది. ఆ తర్వాత ధర ఇంకా తగ్గి రు. 1150 ల ధర మీద మరి 114 క్వింటాలుల కొనుగోలు (వారం తర్వాత సరఫరాకు) జరిగింది.

అక్కడికక్కడ సరఫరాకు కొనుగోలు దార్లు రు.1150 లు ఇస్తామన్నారు. ధరలు ఇంకా తగ్గుతాయని కొనుగోలుదార్లు భావించి వందువ ఏక్కువకొనుగోళ్లు జరగలేదు. శనివారం మధ్యాహ్నం ధర క్వింటాలు రు. 1150 లు.

వేరుశనగ నూనె ధర తగ్గడంతో సామాలిపై కూడా దాని ప్రభావం పడింది. డ్రమ్ముతో నిండ క్వింటాలు రు. 1270—1280 లు (ఎన్నులదనం) ఉన్న ధర ఈ వారంలో రు. 1200 లకు తగ్గింది. పెద్దగా అమ్మకాలు జరగలేదు. రు.1200 ల ధర మీద 40 డ్రమ్ములు అమ్ముడు పోయింది. వేరుశనగ నూనె ధరలు తగ్గినందున కొనుగోలు దార్లు దిగుమతి నూనెల పట్ల ఆసక్తి చూపక పోవడం ఇందుకు కారణం.

రిఫైన్డ్ వేరు శనగనూనె ధర కూడా వారంలో టిన్నుకు రు. 13—15 లు తగ్గింది. 15.5 కె. జి.లు (టిన్ను పన్నుతో కూడా) రు. 217—221 లు పలికింది.

కొబ్బరి నూనె ధర కూడా తగ్గింది. రు. 16.5 కె. జి. ల డబ్బా ఈ వారంలో రు. 293 లు నుండి రు. 289 లకు (టిన్ను పన్నుతో సహా) తగ్గింది.

పల్లెరధర కిలో	రూ. 5.25—5.50
మీరపరాంనాడ్ క్వింం.:	
కొత్తది	రూ. 700—780
పాత	
కొత్తది	రూ. 750—760
పల్లెరధర కె.జి.	రూ. 7.00—9.00
ధనియాలు(గుంటూరు)క్వింటరు.	650—750
గుంతకల్లు	రూ. 550—600
పల్లెరధర కిలో	రూ. 8.00—9.00
వెల్లుల్లి క్వింం. నైజాం [పెద్ద]	రు. 250—300
చిన్నది	రు. 130—200
పల్లెరధర కిలో	రు. 3.50—4.00
వింతుపండు క్వింం. 1980 ప్రత్యేకక్షేత్రం	రు. 680—690

మార్కెట్ ధరలు

మద్రాసు, మార్చి 16: గత వారం మార్కెట్ ధరలు ఈ క్రందివిధంగా ఉన్నాయి:

బియ్యం మొదటి రకం: (వెల్లూరు):

75 కె. జి.	రూ. 235—240
కిందపరకం	రూ. 220
అయ క్వింటాలు	రూ. 220—230
పొన్ను 75 కె.జి.	రూ. 260—270
ఆంధ్ర మిస్సూరి (75 కె.జి) పాతది	రూ. 210
(100 కె.జి) కొత్తది	రూ. 240
పల్లెర	రూ. 3.00—3.60

ఉప్పుడు బియ్యం:

ఆంధ్ర (100 కె.జి.)	
మసూరి	245—250
ఆంధ్ర (100 కె.జి)	
ఉప్పుడు బియ్యం	రూ. 230—240
పల్లెర కె.జి.	రూ. 2.80—3.60
ముతక ధాన్యాలు:	
పప్పు క్వింం.	రూ. 150
జొన్న క్వింం.	రూ. 150
రాగి క్వింం.	రూ. 181
శనగలు (99 కె.జి)	రూ. 420—425
శనగపప్పు (99 కె.జి)	రూ. 478—500
పల్లెరధర కిలో	రూ. 5.20
కందులు క్వింం.	రూ. 320—360
కందిపప్పు క్వింం.	రూ. 445—550
పల్లెర ధర కిలో	రూ. 5.20
మినుములు క్వింం.	రూ. 270—300
మినుపప్పు 90 కె.జి.	రు. 445—550
పల్లెరధర కిలో	రూ. 3.80—4.20
పెసలు క్వింం.	రూ. 400—410
పెసరపప్పు 90 కె.జి.	రు. 430—462
1వ రకం	రూ. 650—660
2వ రకం	రూ. 620—650
నవక రకం	రు. 500—550
1981 [ప్రత్యేకక్షేత్రం]	రూ. 700—750
1వ రకం	రూ. 650—680
2వ రకం	రూ. 600—630
నాన్ రకం	రూ. 500—550
పల్లెరధర కె.జి.	రూ. 6.00—9.00
పిల్లిపెసర క్వింం. స్పెషల్	రూ. 380—3[illegible]
మొదటి రకం	రూ. 360—370
రెండవరకం	రూ. 330—350
పల్లెర ధర కె.జి.	రూ. 4.00—4.50
గోధుమరంగు పెంచారు:	
మొదటిరకం క్వింం.	రు. 360—370
రెండవరకం	రూ. 350—355
కుంకుడు కాయలు క్వింం.	
కొత్తది మొదటి రకం	రూ. 410—415
రెండవ రకం	రు. 380—400
పల్లెర కిలో	రూ. 5.00—5.50
పసుపు:	
పేలం క్వింం.	రూ. 420—440
ఈరోడ్	రూ. 300—320
పల్లెరధర కె.జి.	రూ. 5.50—6.00

పోటీ కమ్యూనిస్టుపార్టీ నిబంధనావళి ఆమోదం

హైదరాబాద్, మార్చి 17:

ఎలిమి భారత కమ్యూనిస్టుపార్టీ తొలి జాతీయ మహాసభలో పార్టీ నిబంధనావళి ఆమోదించారు. పార్టీ ఎర్రజండా ఎదురు నైపు మహాసభ వుంటుంది. అడ్డంగా తెలుపులో సుత్తి, కొడవలి చిహ్నం కనిపిస్తుంది. మధ్యలోపల ఎ. ఐ. టి. యు. సి. అని తెలుపులో చెక్కి వుంటుంది.

18 ఏండ్లు దాటిన భారత పౌరుడు ఎవరయినా పార్టీ నిబంధనావళి నామోదిస్తే సభ్యుడుగా చేరవచ్చు.

పార్టీ వ్యవస్థకు ప్రజాస్వామిక కేంద్రీకరణ సూత్రాలు ప్రాతిపదికగా వుంటాయి. మహాదేవ్ద్ద కొదనేరి కేంద్ర సంఘం పార్టీ జాతీయ మహాసభలు జరిపిస్తుంది. కేంద్ర సంఘం ఒకసారి బ్యూరోని ఎన్నుకుంటుంది. అందులో 9 మంది సభ్యులు ఉంటారు. ఈ సభ్యులలో ఒకరు గ్రంథపాలకులుగా ఎన్నికవుతారు. మరో నలుగురు కార్యదర్శులు పార్టీ వ్యవహారాలు చూస్తారు. ఒక కోశాధికారి, సభలు నడిపేవారు వుంటారు. ఆడిట్ కమిషన్ కూడా వుంటుంది.

పార్టీ సభ్యుడు మరణిస్తే పార్టీలో ప్రవేశం గురించి నిర్ణయం చేస్తుంది. ప్రవేశం అర్థిస్తే ఆ వ్యక్తి 6 నెలపాటు అభ్యర్థి, సభ్యుడుగా పరిగణించబడుతాడు. ఆ వ్యక్తికి ఎన్నికలు హక్కు ఎక్కుకుని హక్కు లుండవు. అభ్యర్థి సభ్యత్వం మరో ఆరు నెలలు పొడిగించబడవచ్చు.

బిహార్లో పోరులు బందిపోట్లను అంధులుగా చేసినంతమాత్రాన అరికట్టేయటం లేదని వారిసంఖ్య పెరుగుతుందని శ్రీ ఎస్. ఎ. డాంగే హెచ్చరించారు. పార్టీ నిబంధనలలో ప్రముఖమైన, దాని బదులు 40 నుండి జమిందార్లను గడ్డివాళ్లుగా చేస్తే పేదల భూములు బాగుపడుతుందని సమస్య పరిష్కారం కావచ్చునన్నారు.

సంస్మరణ

శ్రీ శివుడ్రినాథ పంచవర్ష : లగ్నశు. 4 (9.3.81) సోమవారము మధ్యాహ్నము గం 3.05 లకు మా తండ్రిగారు (సాయిరాం సిల్క్ హౌస్ వ్యవస్థాపకులు) అయిన

శ్రీ నిచ్చెనమెట్ల రత్నమయ్య శ్రేష్ఠి గారు

స్వర్గస్థులైనారు.

ఇట్లు,

కొమారులు: ఎస్. ప్రకాశ్, ఎస్. మోహన్, ఎస్. మనోహర్. (తాడిపత్రి)

అల్లుండ్లు: రాజాకృష్ణమూర్తి, డా. ఎం.సుబ్బరంగయ్య (శేష్ఠి, డా. వై. రాజశేఖర్.

కుమార్తెలు: రాజాసరోజమ్మ, ఎం. ఇందిరమ్మ, వై. పద్మసుందరమ్మ.

R. M. P. రిజిస్ట్రేషన్

అనుభవం ఆధారంగా వైద్యులు R.M.P. రిజిస్ట్రేషన్ 1 నెలలోపు పొందుటకు రు.4/- M.O. చేయండి. రాయల్ పాల్ట్ నర్సింగ్, సత్తెనపల్లి _522403. ఏ.పి.

బహిరంగ ప్రకటన

శ్రీనివాసనగరి, కర్నూలు వాస్తవ్యులు, శ్రీ ఎ. మాధవరావుగారి కుమారుడైన ఏ. శ్రీధరరావు, శ్రీ జానకిరాం, కర్నూలు పద్మగల ప్లాటు నం. 43 గల దమ అస్తిని హోమాగా ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, డివిజనల్ ఆఫీసు, హైదరాబాద్—500463 నుండి లోనభారుణం పొందుటకు పుట్టేయున్నాము. ఇదే యీ ప్రకటన ద్వారా తెలుపబడినది.

పైన చెప్పిన ఆస్తి పాత్రుడు సంబంధించి యీ దిగువన్గల ఒరిజినల్ డాక్యుమెంట్లు శ్రీ ఏ. శ్రీధరరావు పోగొట్టుకొన్నారు. లేదా కనబడుటలేదు. కదిరి సేతురావుగారి కుమారుడైన శ్రీ కదిరి కృష్ణమూర్తిరావుగారచే శ్రీ ఏ. మాధవరావుగారి కుమారులగు శ్రీ ఏ. శ్రీధరరావు పేన్న వ్రాసియిచ్చిన రిజిస్టర్డు సేల్ డీడ్ లేదు 11.7.1975 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, కర్నూలునందు రిజిస్టర్డ్ డాక్యుమెంటు నం. 2782 అఫ్ 1975 గా రిజిస్టరైనది.

పైన చెప్పిన ఆస్తి విషయంలో ఏ వ్యక్తికైనను హక్కు, టైటిల్, లేదా ఆసక్తి కలిగినను, లేదా ఉద్దేశించిన ఋణభారణం లావాదేవీలో అన్యాంతరం వున్నను, యీ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా డివిజనల్ మేనేజరు, ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, సెక్రటరియేట్ రోడ్డు, హైదరాబాదు—500 463 వారికి ఒక నకలు పంపుగా, యీ క్రింది సంబంధంగానికి తెలుపవలెను. లేనిపక్షంలో పై ఆస్తి విషయంలో ఏరాటి బాధలుండుటలేదని భావించబడును. బుణం వ్రాయుచున్న శ్రీ ఏ. శ్రీధరరావును లేదా బుణం యిచ్చు విషయంలో యీ కాల్పొరేషన్‌కు వచ్చు క్లెయింములు పరిశీలించబడవు అని యీయ చెప్పనైనది.

[సం] S. E. Tagate

లడ్వోకేటు,

44—125, ప్రకాశంనగర్,

తేది 28.2.81 కర్నూలు.

సైదరాబాద్ బజార్

హైదరాబాద్ నగరంలో మధురమైన స్వీట్ హౌస్

స్వచ్ఛమైన జ్యూస్ బెంగాలీ స్వీట్లు, మిల్క్ స్వీట్లు, స్వచ్ఛమైన వేతి మిఠాయిలు & కారపు పదార్థములను మీ వాలుకకు రుచి చూపించండి.

ఈ రోజే దర్శించండి _ ఎల్లప్పుడు రుచి చూడండి!

శ్రీ వెంకట రెడ్డి స్వచ్ఛమైన వేతి మిఠాయిలు

కోఠీ మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాద్.

a touch of class Kitty BRA

AVAILABLE AT ALL LEADING STORES

Distributors LALWANI BROS. Siddiamber Bazar, Hyderabad-500012. Phone: 58184

JAIN/KI184

వేసవిలో చల్లదనం కల్పించే అపూర్వ కానుక!

రవి ఫ్యాన్స్

ఆకర్షణీయమైన రంగులలో పేరొందిన ఫ్యాన్ డీలర్లందరి వద్ద లభించును

ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు:

ప్రదీప్ ఏజన్సీస్

23-6-974, షాలిబండ, హైదరాబాద్ ఫోన్: 43097, 45351

india's only world class PEARL washing machine.



MARKETED BY M. & K. ELECTRONICS TILAK ROAD, HYDERABAD. PHONE: 223243

JAIN/PB/181

For Those Relaxed Moments Get BALAJI AIR COOLER

AVAILABLE IN ENTIRE RANGE & COLOURS

★ మధుసూదన్ కార్పొరేషన్, సెంట్రల్ ఆఫీసు ఎదుట, కోటి, హైదరాబాద్,	ఫోన్ నం: 57686
★ A—1 ఇంజ్రానిక్స్, ఇసామియా బజార్, హైదరాబాదు.	ఫోన్ నం 47039
★ రాజమల్ ఎలక్ట్రానిక్స్, చిక్కడపల్లి, హైదరాబాద్.	ఫోన్ నం 61939
★ షా ఎంటర్‌ప్రైజెస్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు.	ఫోన్ నం: 57520
★ రాస్ ఎంటర్ ప్రైజెస్, జుబిలీహిల్స్ పెద్దమ్మ రోడ్, హైదరాబాదు.	ఫోన్ నం: 41035
★ రాస్ ఎలక్ట్రానిక్స్, జుబిలీహిల్స్ పెద్దమ్మ రోడ్, హైదరాబాదు.	ఫోన్ నం: 46282
★ స్వీట్ ఏజన్సీస్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.	ఫోన్ నం: 73951
★ త్రిభువన్ ఎంటర్‌ప్రైజెస్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.	ఫోన్ నం: 73575
★ మాడ్‌లోకి హెల్త్ సెంటర్, సెంట్రల్ భవన్ దగ్గర, హైదరాబాదు.	
★ షా కంపెనీ, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాదు.	ఫోన్ నం: 220945
★ లక్ష్మీ ఎలెక్ట్రికల్ ఎంపోరియం, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.	ఫోన్ నం: 70714

550 టన్నుల పాలరాతి విగ్రహం

మంగళూరు, మార్చి 17

ఇక్కడికి 42 కి. మీ. దూరంలో ఉన్న కర్కాల ప్రాచీన జైనక్షేత్రం. ఈ క్షేత్రానికి కొద్ది కి. మీ. దూరములో మంగళపేట పర్వత వంక్తిలో పాలరాళ్ల పండ తాలు. బవుద్దులు, జైనులు శిలలో జీవం పోశారు. పికిలితో మాట్లాడేటట్లు విగ్రహాలు మలచారు.

ఈ కర్కాలలో డా. రంజెళ్ గోపాల శినాలు అనే విఖ్యాత శిల్పి అధ్వర్యంలో 20 మీటర్ల ఎత్తుగల అజరోతేశ్వర విగ్రహాన్ని శిల్పులు చెక్కుతున్నారు. దాదాపు పని పూర్తయింది. జపానులోని ప్రపంచవిఖ్యాత బవుద్ధమత ప్రధాన కేంద్రమయిన "నారా ప్రధాన మఠాచార్యుడు మోకెన్ టోకేవా ఈ విగ్రహాన్ని జపాను తీసుకెళ్ళడానికి అంగీకరించారు. కర్ణాటక ఆర్థిక మంత్రి శ్రీ ఎం. వీరప్ప మొయిలీ లాంచనప్రాయంగా ఈ విగ్రహాన్ని శ్రీ టోకేవాకు అనేక మంది సమక్షంలోఅందించారు.

ఈ విగ్రహం బరువు 550 టన్నులు. 1976 లో ప్రారంభించిన పని తుదిఘట్టంలో ఉంది. విగ్రహ సమగ్రస్వరూపం తీర్చడానికి 59 శిల్పభాగాలను ఒకటి తరువాతఒకటి అతికించాలని వస్తుంది. ఒక ముఖానికి సంబంధించిన శిల్ప భాగాలబరువే 25 టన్నులు ఉంటుంది. 49 భాగాలు అప్పుడే జపాను పంపివేశారు. మిగతావి ఏప్రిల్ నెలలో పంపుతారు.

రాజధానిలో మద్యనిషేధ కార్యకర్తల సమావేశం

హైదరాబాదు, మార్చి 17:

నగరంలో ఈ నెల 19 నుంచి రెండు రోజుల పాటు జరుగనున్న దక్షిణమండలి మద్యనిషేధ కార్యకర్తల మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షులు డాక్టర్ ఘసీలాపయ్యరీ ఈ సభకు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ఎక్సైజుశాఖ మంత్రి శ్రీ పి. జగన్నాథరావు కూడా పాల్గొంటారు.

ఈ మహాసభకు కర్ణాటక, కేరళ, తమిళనాడులకు చెందిన మద్యనిషేధ ప్రచార కార్యకర్తలు కూడా పాల్గొంటున్నారు.

మాజీ గవర్నర్ శ్రీ మీర్ అబ్బరీ అలీఖాన్ అధ్యక్షులుగా శ్రీయుతులు కె. బి. నరసప్ప, పి. వి. చారి, టి. ఎల్. కపాడియా ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు జి. మాణిక్యరావు, డి. లక్ష్మణరావు, ఎ. డి. సైగల్ ప్రధాన కార్యదర్శులుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

ముకరంజాహి రోడ్డులోని ఎగ్జిబిషన్ మైదానంలో 19వ తేదీ ఉదయం 11 గంటలకు ఈ మహాసభ ప్రారంభమవుతుంది. (హి.వ)

—o:o—

రాజస్థాన్ ప్రభుత్వంపై బి.జె.పి. విమర్శ

జైపూరు, మార్చి 17

ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అంతరంగిక కలహాల్లో రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందనీ, అవినీతి పెరిగిపోయిందని రాజస్థాన్ ప్రదేశ్ బి. జె. పి. కార్యవర్గం తన రాజకీయ తీర్మానంలో ఆరోపించింది.

పార్టీ ప్రదేశ్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ హరిశంకర్ భాభడా నేతృత్వంలో పార్టీ కార్యవర్గం తీర్మానాలను విడుదల చేస్తూ, ప్రభుత్వానికి చెందిన వారిపై అవినీతి కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కరణలో ఘోర వైఫల్యం చెందిందని తీర్మానంలో పేర్కొన్నారు. (హి. వ)

రు.10/- నెలసరి వాయిదాల పైన మాత్రమే

జపాన్ మోడల్ ఆల్ వర్ల్డ్ శక్తివంతమైన ట్రాన్సిస్టర్

ఎనమిది బ్యాండ్ల 4 బ్యాండుల ట్రాన్సిస్టర్. వర రు. 280/-మాత్రమే. ప్రతి నగరంలోను, గ్రామంలోను మా ఇంటికి పంపగలము. 2 పింర్ట్ బ్యాటరీ. ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే వ్రాసి మా ఆర్డరు పంపించండి.

Modern Electronics, 10253. Manakpura, Karol Bagh, New Delhi 110005

వర రు. 280/- మాత్రమే

ది హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్

నసతి నగర్, హైదరాబాద్-500 018.

టెండరు నోటీసు

ఈ దిగువ పనులు చేయుటకు ఎం. ఇ. ఎస్. , రైల్వేలకు చెందిన గుర్తింపుబడిన పబ్లిక్ కాంట్రాక్టర్లు లేదా పై తరహా స్వభావం గల పనులకు టెండరు పెట్టుటలో అర్హత గల్గిన ఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన కాంట్రాక్టర్లు మండి సీలుచేసిన టెండరు రేటు టెండర్లు కోరబడుచున్నవి.

"నసత్‌నగర్, హైదరాబాద్‌లో 20,000 గ్యాలన్ల కెపాసిటీ గల ఆర్. సి. సి. టవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మించుట.

మొత్తం పని విలువ	:	రూ. 1,40,000
ధరావతు సొమ్ము డిపాజిట్ [షెడ్యూల్డ్ బ్యాంకుపై పొందిన డిమాండు డ్రాఫ్ట్ ద్వారా]	:	రూ. 3,500
పని పూర్తికి గడువు.	:	3 నెలలు.

టెండర్లను చైర్మన్, హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్, నసత్ నగర్, హైదరాబాదు, చిరునామాకు వ్రాస్తూ వాటిని చైర్మన్ కార్యాలయంలో తేది 30—4—81 నాడు మ. 3 గం. వరకు దాఖలుపర్చవలెను. నడుకు టెండర్లు ఆదే రోజున మ. 3—30 గం. కు మేనేజింగ్ డైరెక్టర్ వారి కార్యాలయంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లను రు. 50 [తిరిగివ్వబడదు] డిమాండు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి శ్రీ పి. శంకరయ్య, మేనేజర్, ప్లాంట్ ఇంజనీరింగ్, హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్, నసత్‌నగర్, హైదరాబాద్—500018 నుండి ది. 18.3.81 నుండి 30—4—81 వరకు పొందవచ్చును.

ఏవిధమయిన తెలుపకుండానే ఏదేని లేక అన్ని టెండర్లను పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించు లేదా తిరస్కరించు అధికారం చైర్మన్‌కు గలదు.

చైర్మన్

ది హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్, నసత్‌నగర్, హైదరాబాదు.

నైవేలిలిగ్నైట్ కార్పొరేషన్ లి.

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

నైవేలి-607801, తమిళనాడు.

టెండరు నోటీసు

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఏరియాలో ఈక్రిందివనుల నిర్వహణకొరకు టెండరు నెంబరును మరియు గడువు తేదీని స్పష్టంగా వ్రాసిన సీల్డు టెండర్లను డూప్లికేట్‌లో చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ /జనరల్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆఫీసు, నైవేలి—607801 వారికే తేది 21—4—1981 మ. 1.00 గంటవరకు స్వీకరించబడును. టెండరు షెడ్యూలును చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్/జనరల్, సి.టి.ఒ. బిల్డింగ్, బ్లాక్—1, నైవేలి—607801 వారి ఆఫీసునుండి నగదు లేక మనిఆర్డరుద్వారా లేక క్రాస్ చేయని పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్‌లను పొందవచ్చును.

టెండరు నెంబరు	CE/Elec Genl/TM(G)/3/1980.81.
పని వివరము	నైవేలి పెంట్‌లో వర్క్‌షాపుల వద్ద ఇండక్షన్ ఫర్నేస్‌కు విద్యుత్‌ను సరఫరా చేయుటకు మరియు V మరియు VI బేస్ వద్ద ప్రమత్తమవ్వు విభాగాలలో తిరిగి వైరింగ్ చేయుట.
ధరావతు	రు.40,000(నలభయివేలరూపాయలుమాత్రం)
టెండరు డాక్యుమెంటు ఖరీదు	రు. 150 (నూట డెభయి రూపాయలుమాత్రం)
టెండరు తెరచు తేది, సమయము, స్థలము	21—4—1981 మ.3.00 గంటలు. చీఫ్ఇంజనీర్ ,ఎలక్ట్రికల్/జనరల్ సి.టి.ఒ.బిల్డింగ్స్, బ్లాక్—1, నైవేలి—60801 వారి ఆఫీసులో.
పూర్తిచేయుకాలము	టెండరు అంగీకరించిన తేదిమండి 6 (ఆరు) నెలలు.

చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ / జనరల్.

పుష్కలమైన వంటలకు నైవేలి యూరియా.

గృహములలోనూ, పరిశ్రమలలోనూ చక్కని యింధనం తీకో.

Economy priced TV with deluxe features



yes DOLPHINAR TV

MARK I WITH 20" SCREEN
IC BASED FULLY SOLID STATE
4 WATT AMPLIFIER WITH HI-FI SPEAKER
SLIDING CONTROLS
PICK-UP CONNECTION
L.E.D. INDICATOR
DUAL SLIDING SHUTTER WITH SLEEK LAMINATED CABINET

Manufactured by
KayJaytronics P. Ltd
Madras-600020

SERVICE CENTRE
11/3RT, Prakashnagar Hyderabad-500 016 Tel. 821402

DOLPHINAR
IC-BASED SOLID STATE TV

అథరైజ్‌డ్ డాల్ఫినార్ టి.వి. డీలర్లు:

హైదరాబాదు:— ★ ఎస్. కె. ఎలక్ట్రానిక్స్: ముషీరాబాద్ బస్ స్టాండ్ పక్క, ముషీరాబాదు. ఫోన్: 62618 ★ ఫస్ట్ ఏజన్సీస్: 6—2—30/3 లక్డీ—కా—పూల్, అప్పాస్ మహల్ రోడ్. ★ నాను ఎంటర్‌ప్రైజెస్: 140, శ్రీపురం కాలనీ, మలక్‌పేట. ఫోన్: 57219 ★ వాణి ఎలక్ట్రానిక్స్: 6—32/1 దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపో ఎదుట, ఫోన్: 59007. ★ షా రేడియో & ఎలక్ట్రిక్ కార్పొరేషన్, బ్యాంకు స్ట్రీట్, కోఠి. ఫోన్: 43963 ★ శాంతి ఎలక్ట్రానిక్స్: 17—6—792, కటారియా నివాస్, ఆదికపూల్. ఫోన్: 52719. ★ సైంటిఫిక్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కం, 338, EWSH, మ్యూనంలోష్ నగర్ కాలనీ, హైదరాబాదు. ★ రమేష్ ఎలక్ట్రానిక్స్, ఆంధ్రా బ్యాంకు పక్కన, మలక్‌పేట, ఫోన్: 58161. ★ మ్యూజిక్ సెంటర్, కాచిగూడ X రోడ్, కాచిగూడ. ★ మెలోడీ: తాజమహల్ హోటల్ వర్కిల్ ఎదుట, అబిడ్ రోడ్, ఫోన్: 37618. ★ రోహిణి ఏజెన్సీస్, ఆంధ్రా బ్యాంకు పక్క, విజయనగర్ కాలనీ. ★ ఎమా ఎలక్ట్రానిక్స్: యూనివర్సిటీ రోడ్, నల్లకుంట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఎదుట. ★ మెలోడీ: అప్పుపూర్ణ హోటల్ బిల్డింగ్, నాంపల్లి స్టేషన్ రోడ్. ★ సికింద్రాబాదు:— ★ మార్కెట్ ఎలక్ట్రానిక్స్, తాజమహల్ హోటల్ ఎదుట, సరోజినీదేవి రోడ్. ఫోన్: 77412. ★ స్వస్తిక్ కమ్యూనియల్ కార్పొరేషన్, 3561/3, రాష్ట్రపతి రోడ్, ఫోన్: 75974. ★ శ్రీ సుందర్ ఎలక్ట్రానిక్స్: 102 & 103, సంజీవ కాంప్లెక్స్, ఎం. జి. రోడ్.

గంటల పంచాంగం

1981 వ సం. మార్చి 18 బుధవారం శ్రీ రుద్ర నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ త్రయోదశి సా. 6—10, పగలు గం. 12—06, వర్జ్యం సా. 11—22 నుం 1—04 కు.

1981 వ సం. మార్చి 19 గురువారం శుద్ధ చతుర్దశి సా. 7—21, పూ. గం. 1—56, వర్జ్యం సా. 8—43 నుం 10—26 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యాపాయమగు తన మనంబునకును దా
నొనరింపకు నవి పేయకునికి
నరయంబుము సరవ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ రుద్రనామసం. ఫాల్గుణ శుద్ధ త్రయోదశి బుధవారం

గుజరాత్ ఉద్యమం

గుజరాత్ అలజడి అంత తేలికగా చల్లారేదిగా కనిపించటం లేదు. పోలీసు కాలపులు, మరణాల వార్తలు ఇంకా వస్తూనే ఉన్నాయి. ఇక్కడ చెలరేగిన అలజడి వంటిది ఇంకా కొన్ని రాష్ట్రాలలో కూడా తలఎత్తుతున్నట్లు చెప్పబడుతోంది. గుజరాత్ ఉద్యమం విద్యార్థులు, రాజకీయ పక్షాల చెయ్యిదాటిపోయి సంఘవ్యతిరేక శక్తులుగా పిలువబడే వారి చేతులలోకిపోయినట్లు చెప్పబడుతోంది. వెలువడిన కొన్ని వార్తలనిపట్టి గుజరాత్ ప్రభుత్వం కాజీ విధానాలు కొన్నిటిని అవలంబించినట్లు ఊహించవచ్చు. విద్యార్థి నాయకుల కోరికని అనుసరించి ప్రభుత్వం వారు ఈ సంవత్సరం జనవరి తొమ్మిదవ తేదీన మెడికల్ కాలేజీలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలోకి రిజర్వేషన్ల పద్ధతులలో కొంత మార్పు తీసుకువచ్చారు. గత ఆరునంవత్సరాలలో ఈ కోర్సులలో రిజర్వేషనులని పట్టి అయిదు శాతం కూడా సీటులు నిండలేదని గుజరాత్ ముఖ్యమంత్రి అంటున్నారు. జనవరి పదిహేడవ తేదీన రాష్ట్రప్రభుత్వం మరొక మార్పుదేసింది. గిరిజనులు, హరిజనుల కోసం కేటాయించబడిన సీటులలో కాళీలు మిగిలితే వాటిని ఇతరులకి ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకరించింది. రిజర్వేషనుల సదుపాయం కలకులాలవారివద్ద నుంచి ఏడు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. కనుక పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ఉన్న అరవయి తొమ్మిది సీటులని మార్కుల ప్రకారమే నింపి, ఎప్లికేషను పెట్టుకున్న ఏడుగురు గిరిజన, హరిజనులకి అదనంగా స్థానాలు ఇవ్వగలమని రాష్ట్ర ప్రభుత్వంవారు అన్నారు. ముందు దాంకి ఒప్పుకున్న విద్యార్థి ప్రతినిధులు తరువాతి ఒక అభ్యంతరం తెలిపారు. మార్కులు బాగా వచ్చిన విద్యార్థులకి వారికి కావలసిన వైద్య విద్యావిభాగంలో స్థానం రాదేమోనన్న సందేహాన్ని వెలిబుచ్చారు. తిరిగి ప్రభుత్వంవారు విద్యార్థులతో రాజీపడటానికనివారు ఏ సబ్జక్టులో కావాలంటే వారికి అది ఇవ్వగలమని అన్నారు. విద్యార్థి నాయకులు కొత్త అభ్యంతరం ఒకదానిని లేవదీశారు. పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులో వున్న వారిలో మూడవ వంతు వారు తమ రెండవ విద్యాసంవత్సరంలో రిజిస్ట్రార్ పని చెయ్యాలి. అంటే కొంత విద్యాబోధన చెయ్యాలి. రిజిస్ట్రార్ పనిలో అనుభవం ఎసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం రావటానికి తోడుపడుతుంది. రిజిస్ట్రార్ పనికి రిజర్వేషన్ ఉండరాదని ఉద్యమకారులు అన్నారు. గుజరాత్ ప్రభుత్వం దీనికి అంగీకరించింది. అయితే, ప్రస్తుతంవున్న రిజిస్ట్రార్ పదవుల సంఖ్య పెంచి గిరిజన, హరిజనులకి రిజర్వేషనులు కల్పిస్తామన్నారు. ఇంతటితో ఆగక వారు రెండవ విద్యాసంవత్సరంలో "హౌస్ మెన్"గా ఉంటున్న వారందరిని రిజిస్ట్రార్‌లుగా గుర్తిస్తామన్నారు. విద్యార్థి వర్గంవారు తమ నిర్ణయాన్ని ఇంకా తెలియజెయ్యవలసిఉంది. సీటులసంఖ్య పెంచినా రిజర్వేషనుల పద్ధతి పోవటం లేదని విద్యార్థి నాయకులు వాదిస్తున్నారు. ఈ పద్ధతిని పూర్తిగా రద్దు చెయ్యటం వీలు కాదని అధికారంలో ఉన్నవారు అంటున్నారు. కులం మీద ఆధారపడే రిజర్వేషనులకి వ్యతిరేకంగా ఉద్యమాలు కొన్ని రాష్ట్రాలలోనే చెలరేగగలిగాయి. ప్రాంతం, భాషల వలన వచ్చే విభేదాలకి సంబంధించిన ఉద్యమాలు ఎన్నో వచ్చాయి. అస్సామ్‌లో విదేశీయుల సమస్యకి పరిష్కారం కుదరటం లేదు. ఏది ఏమయినప్పటికి గుజరాత్ ఉద్యమం మరింత తీవ్రం కాగలదని అనుకునేవారే ఎక్కువ మంది కనిపిస్తున్నారు. రిజర్వేషనులు ఉండాలా, ఉండరాదా అన్న ప్రశ్నకి సమాధానం అంత తేలికగా లభించదు. దీని మీద దేశం మొత్తంమీదే లోతుగా చర్చలు జరగటం అవసరం కాని, ఉద్యమకారులు అహింసా మార్గమే ఉత్తమం అని గ్రహిస్తారని ఆశించాలి.

మా ఊరి సమస్య

[ఈ క్రింది "మా ఊరి సమస్య" పంపిన వారందరికి ఒక నెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. లోకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో వీటిలో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డుపై మాత్రమే వ్రాసి పంపవలెను.]

బౌరాంపేట

మా వూరిలో గ్రంథాలయం లేదు. ముందికి నీటి కాలువలు కూడా లేవు.

ఎస్. దర్శన్‌రెడ్డి, లోరామ్‌పేట, పలమనేరు ఎ. ఎస్. ఎ. పి. ఎస్. తాలూకా, [కె. వి. రం. రె.] 500 043.

సీతారాంపురం

5000 మంది జనం కల మా గ్రామంలో గ్రంథాలయం లేదు.

తమ్మిసెట్టి గంగిరెడ్డి, సీతారాంపురం, నరసాపురం తాలూకా వ. గో.]

తాళ్ళకాలువ

మా వూరికి కరెంటువుంది. వీధి దీపాలు వెలగవు.

ఎస్. పరమేష్, డా. మెహబూబ్ పెద్ద, కుమారుడు తాళకాలువ, కురుమామిడి పోస్టు, గుండ్లపేట సబాఫీసు, కదిరి తాలూకా అనంతపురం].

గుజరాత్ ప్రభుత్వ బర్తరఫ్‌కు రాజనారాయణ్ డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 17: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనకు గుజరాత్ ప్రభుత్వమే కారణమని, ఆ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సోషలిస్టు నాయకుడు శ్రీ రాజనారాయణ్ డిమాండ్ చేశారు.

ఈ ఆందోళన ఫలితంగా రాష్ట్రంలో జరిగిన ఆస్తి నష్టంపై జ్యూడిషియల్ విచారణ కమీషన్‌ను నియమించాలని కూడా ఆయన డిమాండు చేశారు.

గుజరాత్‌లో నిర్వహించివున్న తరువాత అయిన విలేకరులతో మాట్లాడుతూ, తాను డాక్టర్ రాం మనోహర్ లోహియా సిద్ధాంతాలను అనుసరించే వ్యక్తినని, రిజర్వేషన్ల పద్ధతికి తాను నిరోధిని కానని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ [ఐ] లోక్‌దల్ పార్టీలమధ్యన వల్ల ఈ ఆందోళన రేపిన తరువాత తుచ్ఛుడని, కుల ద్వేషాలను ఆ పార్టీలే రెచ్చి గొడుతున్నాయని ఆయన విమర్శించారు. [హి. వి.]

యూరోపు దేశాల ఆర్థిక వడిదుడుకులు

1981లో యూరోప్‌దేశాలఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో రాజ్యాధికారులు పూహించక పోయినా ప్రసిద్ధి చెందిన పారిస్ సంస్థ "అర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో ఆపరేషన్, అండ్ డెవలప్‌మెంటు" [ఓ.పి.ఇ.డి.]అతిశ్రద్ధతో కూడిన పరిశీలన చేసి ప్రకటించింది. యీ వర్షే ప్రకారం యూరోప్ పరిస్థితి క్లిష్టం కానుందనేది స్పష్టంగా తెలుస్తుంది.

యూరోప్‌దేశాలలో[పశ్చిమయూరోప్] మొత్తంమీద పారిశ్రామిక ఉత్పత్తి పడిపోతుందని, దీని ఫలితంగా 2 కోట్ల 50 లక్షల మంది నిరుద్యోగులవుతారని ఆ సంస్థ అంచనా. 1982 ప్రారంభానికి ఒక్క ఇంగ్లాండ్‌లోనే 30 లక్షల మంది నిరుద్యోగులంటారు. విజానికి ఇప్పటి లెక్కం ప్రకారమే 22లక్షల మంది నిరుద్యోగులున్నారు. యీ పరిస్థితి నివారించను, నష్టం తాలూతిలు కొంత కలిగించక తప్పదు. అలాగే బ్యాంకుల పెట్టుబడికి పడ్డి లేటుతగ్గాలి. పెరుగుతూన్న ద్రవ్యోల్బణాన్ని 4శాతం తగ్గిస్తే అంటే 11.1 నుండి 9—3 కు తగ్గిస్తే పరిస్థితిలో కొంత స్థిమితం ఏర్పడవచ్చు. అలాగే నేటి ఎగుమతులను 18శాతం పెంచాలని ఆ సంస్థ సూచన. కాని ఇన్ని చేసినా జపాన్ ఎగుమతుల పోటీ పెద్ద సమస్య అవుతూంది. జపాన్ ఎగుమతులు 1981,82లో పెద్ద ఎత్తున పెరుగుతాయని అంచనా వెయ్యబడింది. యీ కారణాల వలన ఆ దేశాల జాతీయ ఆదాయం సగటున 3 శాతం పడిపోతుందట. బ్రిటన్‌లో ఇది 10శాతానికి పడిపోవచ్చునంటారు. దీనివలన పెట్టుబడి వాడకం తగ్గిపోతుందని నిరుద్యోగానికి ఇదో కారణం అవుతూందని కూడా ఆ సంస్థ సూచించింది.

రెండవవైపు జరిగినదుత్పత్తి అమ్ముడు పోక నిల్వలుండడానికి దారి తీస్తుంది. కారణం కొనుగోలు శక్తి దేశాలలో తగ్గడం, విదేశాల పోటీ, యాంత్రికశక్తి పెంచడం ద్వారా కలిగిన నిరుద్యోగం కొనుగోలు శక్తిని మరింత దెబ్బగొట్టడం యీ సంస్థ చిత్రించింది. యీ ఆర్థిక తిరోగమన క్రమం 1980 ఆఖరికే నిర్వచించింది, దీని ప్రభావమే ఫ్రాన్స్, బ్రిటన్, ఇటలీ తదితర దేశాలలో కార్మికుల అసంతృప్తి, దీర్ఘకాలికసమ్మెలు గా మారక తప్పదేనని తెలుస్తూంది. అంతటితో యీ పరిణామం ఆగదని ఆ సంస్థ సమీక్ష. ఆర్థిక పరిణామంలో పెరుగుతూన్న నిరుద్యోగం, తరుగుతూన్న పని అవకాశం ఉత్పత్తిని కుదించడమే గాక, కొనుగోలు శక్తిని హరిస్తుంది. దీని నుండి ఎడతెగని రాజకీయ అసంతృప్తి ప్రబలి కమ్యూనిస్టు దిక్కుమంలో ఏర్పడిన రకరకాల ఉగ్రవాద ముఠాలు భయ కంపిత హత్యాకాండలు క్రమబద్ధంగా పెరగడమే కాక, అతివాదం, ఆయుధ విప్లవం పేరుతో రకరకాల అసాంఘిక, అరాచక, రవుడీ ముఠాలు సుశిక్షితంగా రంగంపై కమ్ముకోవడం గమనార్హమని, యీ పరిస్థితిని నివారించకుంటే యీ ముఠాల అహాయత్యానికి సమంలో భద్రత పనిస్తుందని ఆ సంస్థ హెచ్చరించింది. దీని నివారణకు ప్రాథమిక ఆర్థిక సంబంధాలను మార్చి పని, భృతి, భద్రత కన్నా, ఇండియాలో వేషనల్ సెక్యూరిటీ ఆక్టు లాంటి నిర్బంధశాసనం బ్రిటన్‌లో ప్రవేశపెట్టనున్నారని అదే వరుసలో ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీలు ఆలోచిస్తున్నట్లు ప్రభావవత్రికలు సంపాదకీయాలలో నొక్కి చెప్పింది "నిర్బంధ, సైనికాత విధానాలు- ఆరాజకాన్ని అరికట్టకపోగా త్వరితం చేస్తే ఆశ్చర్యం లేదు. అయినా, ఫలితాలు వేచి చూడవలసిందే" అని లండన్ టైమ్సు అంటుంది.

—జి. సి. కొండయ్య

ఆర్. టి. సి. వర్క్‌షాపుల నిర్వహణలో అసమర్థత

హైదరాబాదు, మార్చి 17 ... ఇండస్ట్రీస్ పరిధిని నిర్మించవలసియారి అనే లేదు.

అర్థం ఉడికింది లేనిదీ ఒక మెతుకు పట్టు కొని చూస్తే తెలుసుకోవచ్చు అంటారు కాని చూస్తే తెలుసుకోవచ్చు అంటారు ఈ సామెత మన ఆర్. టి. సి. కి అక్షరాల వర్తిస్తుంది. ఈ సంస్థను సమర్థవంతంగా ఎలా నడిపించాలనే విషయం పరిశీలించటానికి ఒక కమిటీ వేయబోతున్నామని కొత్తగా ఈ శాఖ పారధ్యం చేపట్టిన మంత్రి శ్రీ లోయ్య ఇటీవల ఒక ప్రకటన చేశారు. ఇప్పుడు ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీ రామమోహనరావు కూడా కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కొత్త పరిధులంతా ఈ ఆర్. టి. సి. జగన్నాథ రథాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకునే వరకే కొంతకాలం పట్టవచ్చు. కాని, ఈసంస్థ పనిచేసే తీరు ఎలా వుందో తెలుసుకోటానికి వారి ఉపయోగార్థమే అన్నట్లు ఆడిటర్ జనరల్ ఒక నివేదికను శాసనసభకు సమర్పించారు. కేవలం నాలుగు వర్క్‌షాపులు తీసుకొని, వాటిలో కూడా కొన్ని విషయాలు మాత్రమే తీసుకొని అధ్యయనం చేసి వెల్లడించిన విషయాలు చూస్తే, కేవలం నాలుగువర్క్‌షాపుల్లోనే పరిస్థితి ఇలావుంటే, మొత్తం సంస్థలో ఎలా వుందో గ్రహించవచ్చు. ఇలా నడుస్తుంటే 7 కోట్ల లూపాయలు నష్టం రాకపోవుతుంది?

కేవలం అసమర్థత, పరిపాలనా నైపుణ్యం లోపం వల్లనే నాలుగు వర్క్‌షాపులో 1976—79 సంవత్సరాల మధ్య కాలంలో ఆర్. టి. సి. మొత్తం కోటి 3 లక్షల రూపాయలు నష్టపోవటం జరిగిందని ఈ రిపోర్టులో వెల్లడైంది. ఇలాంటి అసమర్థత వర్క్‌షాప్‌లో వున్నదని నివేదికలోనే ఎత్తి చూపినా అతర్వాత1976 లో ఆడిటర్ జనరల్ కూడా విమర్శించినా ఇంకా అవిధంగానే వాటి పరిపాలన కొనసాగుతున్నదంటే పరిపాలనా యంత్రాంగం ప్రక్షాళన ఎంత అవసరమో విదితమవుతోంది.

వర్క్‌షాపుల వాటి ఉత్పత్తి శక్తి మేరకు పని చేయించలేకపోవటం, నిర్దేశించుకొన్న లక్ష్యం చేరుకోలేకపోవటం, సకాలంలో రిపేరు జరగకపోవటం వల్ల పని పేరుపోవటం, వాహనాల "వోవర్‌హాల్" చేయటానికి అనుకున్న దానికన్నా ఎంతో రెట్లు ఎక్కువ సమయం తీసుకోవటం, "వోవర్ హాలింగ్"పూర్తి అయిన మూడు నెలల తర్వాత కూడా బస్సులు సర్వీసులోకి వెళ్లకపోవటం, రిపేరు అయి వెళ్లిన కొంత రోజుల్లోనే మళ్లా రిపేరుకు తిరిగి రావటం— ఇవన్నీ ఒక కోవకు చెందినవి. ప్రోహాక బోనస్ చెల్లించటంలో అవకతవకలు, ఒకే పనికి రెండుసార్లు చెల్లించటం, చెల్లించాల్సిన దానికన్నా అధికంగా చెల్లించటం, ఇలాంటివి ఇంకో కోవకు చెందినవి. కొన్ని ఉదాహరణకు చూడండి.

ఇంజన్ "వోవర్‌హాల్"కు రెండు దినాలు కన్నా తక్కువ కాలంలోనే పూర్తి కావల్సి వుండగా మనూరుగా వెలలోజులు, మొత్తం వాహనం "వోవర్‌హాల్"కు 12 దినాలు తీసుకోవాల్సి వుండగా 75 నుంచి 93 రోజులు పట్టినవిగా ఇంజన్లలో 49 నుంచి 63 శాతం వరకు చాలా త్వరలోనే మళ్లా వర్క్‌షాపుకు తిరిగిరావటం సంవత్సరం మొత్తం మీద వోవర్‌హాల్ చేస్తున్న వాహనాల సంఖ్య విజయవాడ వర్క్‌షాపులో 435 నుంచి 364 కి తగ్గిపోవటం, కడపలో 123 నుంచి 34కి పడిపోవటం, 1978—79 లో వోవర్‌హాల్ పూర్తి అయిన తర్వాత 108 వాహనాలను మాత్రమే, మూడు దినాలలోగా డిపోకు పంపగా,346 వాహనాలను 4 రోజుల నుంచి 90 దినాల వరకూ ఆలస్యంగా డిపోకు పంపటం, ఈ నివేదికలో వెల్లడయ్యాయి. అలాగే, బస్సులు పాలక ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఆర్. టి. సి.ఉన్నతాధికారులు సరిమవుతుంటే, వందల వాహనాల రిపేరు కోసమో, రిపేరు పూర్తి అయితే డిపోకు పంపకుండానో వర్క్‌షాపుల్లో తిష్ట వేసుకొని ఉనులాడుకుంటున్నారన మాట. ఇలా ఎందుకు జరుగుతుందని అడిగితే, కార్మికుల మీద, తయారైన వాహనాలను విలాస యాత్రలకు, వి. ఐ. పి.ల తదితర ప్రభుత్వ పనులకు తీసుకొనిపోవటం లాంటి కారణాలు చెప్పారు. కార్మికులనడిగితే వాళ్లేమి కారణాలు చెబుతారో?

ఇవి రెండో రకం చూడండి. ఉత్పత్తి పెంచడానికి ప్రవేశపెట్టిన ప్రోత్సాహక బోనస్ పథకం క్రింద ఎన్నెన్నో విశేషాలున్నాయి. వాస్తవంగా వోవర్‌హాల్ చేసిన సంఖ్య కన్నా ఎక్కువగా సంఖ్యలో వాహనాలు చూపటం వల్ల, బోనస్ చెల్లించాల్సిన అవసరం లేకున్నా చెల్లించటం, చేసిన ఎక్కువ పనికోసం రెండుసార్లు చెల్లించటం వల్లనునూరు, 40 లక్షల రూపాయలను అదనంగా చెల్లించటం జరిగింది.

ఆర్టిన్ సంస్థలోనే నూటికి 85 బస్సు కండి. బాడీలు నిర్మించివి, మిగతా 15 బస్సులు తక్కువ. సంస్థ అస్సిస్టెంట్లు, జనరేటర్లను తయారుగా తయారు చేసి అవసరాలకు అనుగుణంగా లగ్గించే విషయంలో తగిన సూచనలు చేయడానికి ఆర్. టి. సి.కి ఆంతరంగిక ఆడిట్ సంస్థ లేకపోవటం వల్ల ఆ సంస్థ నష్టాలు మరింతగా పెరుగుతున్నాయో లేదో తరగటం లేదు. అందువల్ల అనవసర ఖర్చులు తగ్గించే పొదుపు చర్యలు సూచించడానికి ఆంతరంగిక ఆడిట్ సంస్థను కార్పొరేషన్ నిర్ణాలు చేసి అనుమతి ఇవ్వడి అని నవంబర్ 1978, మే కోవాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సు 1979 లో ప్రభుత్వాన్ని అడిగితే, మార్చి చేసింది. వర్క్‌షాపుల నిర్వహణ మెరుగు 1980 వరకు పనుకూ లేదు, ఉలుకూ పర్చడానికి వాటి స్థాపక సామర్థ్యాలను అందనా పెసుకోవటం, సకాలంలో వోవర్‌హాల్ కాకుండా మిగిలిపోయిన బస్సులను వోవర్‌హాల్ సయిదానికి షిఫ్టుల సంఖ్య పెంచటం, యంత్రాల లాగ్‌బుక్‌ల నిర్వహణ వంటి అనేక సూచనలను కూడా బ్లిక్ అకౌంట్ కమిటీ చేసింది. అయితే ఈ సూచనలో చాలా వాటిని ఆర్. టి. సి. అధికార వర్గం జరపక పోవటం విచారకరం. కమిటీ చేసిన సూచనలు అమలు జరిపినట్లయితే ఆర్. టి. సి. తన నిర్వహణ ఖర్చుల్లో కొంత పేరకైనా తగ్గించుకోవటం సాధ్యపడుతుంది.

(డి. ఎన్. ఎఫ్.)

రామాయంపేట నియోజకవర్గంనుండి ఏకగ్రీవంగా ఎన్నికయిన ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి అంజయ్య స్వీకరు శ్రీ కె. ప్రభాకరరావు యెదుట ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం.

తాండూరు సమితి రైతులకు రు. 32.65 లక్షలు పంపిణీ

హైదరాబాద్, మార్చి 17: నష్టకారు రైతుల అభివృద్ధి ఏజన్సీ క్రింద తాండూరు పంచాయతీ సమితిలో 498 మంది నష్టకారు రైతులకు రు. 32.65 లక్షల రుణాలు అందజేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగిరెడ్డి తాండూరులో అధికారుల సమావేశంలో తెలియజేశారు. ఇందులో నష్టకారురైతుల అభివృద్ధి సంస్థనుండి రు. 7.37లక్షలు సబ్సిడీగాను, మిగతా రు. 25.28లక్షల వివిధ బాంకులు రుణాలుగా అందజేశాయన్నారు.

ఎల్.ఐ.సి. సిబ్బంది పోరాటానికి సి.పి.ఐ. మద్దతు

మీరట్, మార్చి 17 అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ, ఎల్.ఐ.సి. ఉద్యోగుల పోరాటానికి తన మద్దతును ప్రకటిస్తూ శనివారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఎల్. ఐ. సి. ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరింది.

ఉద్యోగుల, కార్మిక ప్రజల తొడ్పడుతూ ఈ ఆర్డినెన్సు ఒక దాడిగా కమ్యూనిస్టుపార్టీ పేర్కొంది. సమ్మెకు బేరసారాలు జరిపే పాక్కును ఆర్డినెన్సు లుప్తం చేసిందనే అభిప్రాయాన్ని వెల్లడించింది.

ఉత్పత్తిని పెంచడంలో ప్రభుత్వరంగం పరిశ్రమల నిర్బంధ పెట్టలను, బాధ్యతను గుర్తు చేస్తూ పార్టీ ప్రజల మధ్యలోకి తీర్మానాన్ని మోదించింది.

దినఫలం

18-3-81 బుధవారం

ఈ సం. 1902. ఫాల్గుణం 27

మేషం:— చేసిన మార్పులు లాభదాయకాలే. భారీ వ్యాపారమైతే అధిక శ్రద్ధ కావాలి. దినం ఉత్తమ ఫలదాయకమే. స్త్రీ వస్త్రువులో, వాహనానికో లంబ్రాదికూడా సంభవమే.

వృషభం:— రాజకీయంగా బాగుండే దినం. ఆశించిన ధనం సమయానికి చేతికందే మార్గముంటుంది. స్నేహితులు సహాయం చేయనున్నారు. అరోగ్యలోపం లేదు.

మిథునం:— ప్రతి సూచనచేదినం. అల్లి గల దినం. వ్యాపారసుకూలత గల దినం. ఒకానొక వ్యవహారం అధికారుల సహాయం వలన పక్కదిన పడనున్నది. అదాయం ఆశించినంతమాత్రాన లాభం లేదు. వ్యయం చూచి చేయటం న్యాయం.

కర్కాటకం:— సాహిత్య రంగంలో శ్రమించే వారికి లాభదాయకమైన అవకాశాలు చిక్కుతవి. పేరు కోసం వారి సలహాలను, సాయాన్ని అపేక్షించండి. లాభదాయకం.

సింహం:— అనవసరంగా ఖర్చులు అగుపడుతాయి. గమనించండి. ఆటంకం రాగలదు. అయినా కృషి మీద ఆధారం రాగలదు. వ్యవహారంలో కూడా అనుకూలత బాగుంటుంది. ఇబ్బంది పెట్టగలదు.

కన్య:— స్వీత్ర ప్రియులు దగ్గర చేరుతారు. గమనించండి. ఉద్యోగంలో మార్పు ఆశించవలసిన దినం. వ్యవహారంలో అనుకూలత తక్కువ. అదాయ లోపం కలదు.

తులం:— మాటల్లో చేతల్లో అనుకూలత తక్కువ. 'మాటకు మాట తోడు' బంధువులతో, మిత్రులతో ఘర్షణకూడా ప్రాప్తించే మార్గముంటుంది. క్రమంగా జరుగవలసిన పనులకు అంతరాయం రాగలదినం.

వృశ్చికం:— వ్యాపార లోపం లేదు. క్రయ విక్రయాలలో సుగుణం కనిపిస్తుంది. అధికారుల అదరణ కూడా సంభవం. కృషి చేసి, అన్నింట మేలు పొందండి.అవకాశముంటుంది.

ధనుస్సు:— వ్యవహారంలో విజయం ఉంటుంది. వ్యాపార లాభం కూడా చెప్పదగిన దినమే. పాలమందికి సాహిత్య పరంగా అవకాశ లుండగలవు. రాజకీయ రంగంలో అభినివేశముంటుంది. వారికి మేలైన దినం.

మకరం:— కథకులు, కవులు, గాయకులు, పత్రికా ప్రకటన కర్తలకు ఏదో అపూర్వావకాశం అభించేసూచ ఉంటుంది. బంధు వర్గీయుల సహాయం లాభించవలసిన గ్రహించండి.

కుంభం:— అవకాశాలున్నాయి. ఆరోగ్య లోపం లేదు. ఉత్తర ప్రత్యుత్తరాలవలనూ కొన్ని విషయాలు కూడా, మీకు లాభదాయకమైనవి. తెలిసికొనే అవకాశముంటుంది.

మీనం:— క్రీడాంగంలో, రాజకీయ రంగంలో అధికంగా అవకాశాలుండ గలవు. ఏదో ఒక విషయంలో ప్రగతిని సాధించే అవకాశం కూడా లేక పోలేదు. కృషిచేయండి.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

కిష్కింధకాండ

యామిజాల పద్మనాభస్వామి

11 వ సర్గ

రామాపి దారయే దేషాం
బాణేనైకేన చేద్రుమం
వాలినం నిహతం పశ్యే
దృష్ట్వా రామస్య విక్రమమ్ 71

అలాగే రాముడు ఒక్కొక్క బాణముతో ఒక్కొక్క మద్ది చెట్టును పడగొట్టితే వాలిని పడగొట్టినట్టుగ రామ పరాక్రమాన్ని చెప్పుకోవచ్చు.

హతస్య మహిషస్యాస్థి
పాదేనైకేన లక్ష్మణ!
ఉద్యమ్యాథ ప్రక్షిప్తే
త్తర సాద్యే ధనుశ్శతే 72

అలాగే వాలితో చచ్చి యక్కడ పడి ఉన్న యీ దున్నపోతు అని పంజరాన్ని ఒక కాలితో సుమారు రెండు వందల గజాలు ఎగదన్నాళి.అలాగయితే వాలిని చంపేగలిగినట్టే...

ఏవముక్త్వాతు సుగ్రీవో
రామం రక్తాంతలోచనం
ధ్యాత్వా ముహూర్తం కాకుత్స్థం
పునరేవ వచ బ్రవీత్ 73

రాముని కనుగొనులు ఎరుపెక్కాయి. చూశాడు సుగ్రీవుడు. ఒకింతసేపు ఆలోచించి తిరిగి ఇలాగన్నాడు.

శూరశ్చ శూరభూతీ చ
ప్రత్యాత బల పౌరుష:
బలవాన్ వానరో వాలీ
సంయుగేష్వ పరాజిత: 74

వాలి బల పౌరుషాలు ప్రసిద్ధమైనవి. యుద్ధాలలో ఇంతవరకు వోటమి ఎరగని శౌర్య ధైర్యాలు గల శూరవంతుడు...

దుష్కరం తే బాహ్య కర్మాణి
దుష్కరాణి సురై రపి
యానీ సంచింత్య చీతో హం
బుద్ధ్యసహాక మహాప్రాణ: 75

వాడి పనులు దేవతలుకూడా తలపెట్టవెగ్గలేరు. అలాటి దుష్కరమైన పనులు చేసిన మహాపురుషుడు అవసరుడు. అని తలుచుకుని భయపడి యీ బుద్ధి మహాకాన్ని ఆశ్రయించాను.

తి మజయ్య మధ్యస్థం
వానరేంద్ర ఏవమర్హణం
విదితవ్యం న్న మంచామి
బుద్ధ్యసహాక మహాత్మ త్వమేవహి 76

వాడు నా ఉద్దేశములో అజయ్యుడు. పరమ కోపిష్ఠుడు. దరి జేరరాని దుర్జనుడు. కనుకనే వాడిబాధలేకుండ ఉండవచ్చునని యీ బుద్ధి మహాకాన్ని వదలకుండ ఉంటున్నాను.

(సశేషం)

లేఖలు

గుజరాత్ ఆందోళన

ఆర్యా, గుజరాత్‌లో జరుగుతున్న ఆందోళన ఉధృతమై దేశం నలుమూలలకు పాకకు ముందే ఈ రిజర్వేషన్లు రద్దు చేయాలి. ఎంతో కాలంగా ఎదురెండలో ప్రతిభగల విద్యార్థులు నష్టపోతున్నారు. ఉన్నత కులాలలో కూడా ఎంతో వెనుకబడిన వారు, పేద వారు ఉన్నారని ప్రభుత్వానికి తెలియదా! తెలిసినా వారిని అతి ధనవంతులుగా చిత్రిస్తున్నారు. వీరికి కూడా రిజర్వేషన్లు ప్రతిపత్తి కల్పించాలి. కులములు, మతములు అన్న మాటమాని వెళ్తే వారు బాధపడుతే ఈ ప్రభుత్వము ఇలా రిజర్వేషన్లను కొన్ని కులాలకే ప్రత్యేకంగా ఎందుకుకేటాయించాలి? లేదంటే వాటిని అందరికీ రద్దు చేయాలి. గుజరాత్‌లో జరుగుతున్న ఆందోళనలో కొన్ని రాజకీయ హస్తాలు ఉన్నాయనటం నమ్మలేని విజం. ఇలా రిజర్వేషన్ల సమస్యకు ప్రభుత్వం రాజకీయాలను ఉపయోగించుకోవడం ఒక ఎత్తుగడ. ఇలా రిజర్వేషన్లు కొనసాగితే ఈ ఆందోళన మరింత ఉధృతమై ప్రతి రాష్ట్రానికి వ్యాపించి అనేక మంది ప్రాణాలకు బలికొనక తప్పదు. కనుక ఈ ఆందోళన, మన రాష్ట్రానికి వ్యాపించక మునుపే రిజర్వేషన్లు రద్దు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం గుజరాత్ ఆందోళనలో దోషం కల్పించుకొని వైద్య విద్యార్థుల కోర్కెలను ఆమోదించుమని కోరుతున్నాము.

పి. రామనాథబాబు, రామోటి త్రివారాజా పెదకాకాని [గుంటూరు] 522509.

శ్రీ అంకాల సుబ్బారావు

ఆర్యా, 8—3—81తేది ఆంధ్రపత్రికలో చిత్ర కారులకు 'అన్యాయం' అనే శీర్షికలో డా. అంకాల సముద్రరావు వ్రాసిన లేఖ చదివాను. శ్రీ శ్రీ అంకాల సుబ్బారావు అంధ్ర చిత్ర కళా రంగంలో ఉన్నత స్థాయి చిత్రపటాలుగా తారా స్థాయి అందుకున్న ప్రముఖులు. వారి చిత్రాలు అమెరికాకు పంపి తిరిగి వచ్చినపుడు తీసుకొనడం దమరేజి పేర లక్షలకు నష్టం సాధించిన వారిని మీదూనాలో తెలియదా. అవి దూరేజీపుండి నశించి పోలేదేనా? నిజమే విదేశాలకు పంపే వస్తువుల సందర్భంలోగాని వ్యక్తుల సందర్భంలోగాని వారు గతించిన ఆ కర్మలకయే ఖర్చు తాను భరించానని ఒక ధనవంతుడు పోటీ యివ్వవలసిన విధి ఉన్నమాట నిజమే. మరి వస్తువుల విషయం దమరేజి క్రింద తిరిగి అయిపోయినట్లు ఈ లేఖ తెలియజేస్తున్నది. మరి మనిషి అయితే అది అటులుండనియం.

దయచేసి ఇప్పటికయినా ఆ చిత్రాలు ఎకరాడ ఉన్నవో తెలుసుకొని లలిత కళా అకాడమీ వారు వాటిని సాధించి చిత్రకారుల పక్షపాతంగా అందించడం అవసరం. నా అభిప్రాయంలో చిత్రకారుల కుటుంబం వారు వాటిని తమకు ఇచ్చినప్పుడు వాటిని లలిత కళా అకాడమీ ప్రదర్శనలలో అందరికీ అందుబాటుగా ఉంచే ఆలోచన చెయడం అవసరం అని మనవి చేస్తున్నా.

ముందుగా వాటిని తీసుకోవడం అవసరం అన్న సంగతి అకాడమీ వారు బాధ్యత తీసుకోవలసిందిగా విన్నపములతో మనవి చేస్తున్నాను. శ్రీ అంకాల సుబ్బారావు గారి చిత్రాలు పూరూ పేరూ తీసుకుపోయే స్థితి రావడం మన దురదృష్టం.

వాసిలా గోపాల కృష్ణయ్య, సత్తెనపల్లి, (గుంటూరు).

కీరనూనాయిలు

ఆర్యా, క్రితం వారం గోరీ శంక

ఉపయోగించిన స్వచ్ఛమైన ఇంజిన్ ఆయిల్, హైడ్రాలిక్ ఆయిల్ పూర్తి ట్రక్కు లోడ్సుతో కావలెను.

Chemoleums Private Limited,
Thiruneermalai Road,
MADRAS - 600 044
Phone No. 49395 Grams : CHEMOLEUMS

రాష్ట్ర గవర్నర్లితో ప్రధాని శ్రీమతి గాంధీ, రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి, ఉప రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా

హైదరాబాదు పుస్తక కేంద్రం
పుస్తకాభిమానులకు శుభవార్త
ఆంధ్రప్రదేశ్‌లోని పుస్తకాభిమానుల సేవకోసం సిటీ సెంట్రలు లైబ్రరీ అశోకనగరం, హైదరాబాద్—500020లో నేషనల్ బుక్‌ట్రస్ట్ పుస్తక కేంద్రాన్ని ప్రారంభించింది. తెలుగు, కన్నడం, తమిళం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో అనేకవిషయాలమీద సరసమైన ధరకి పుస్తకాలు లభిస్తాయి.
ఈరోజే మా పుస్తక కేంద్రం విచ్చేయండి.
నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

CEMA®
born bright for long life®

APAR PVT. LTD. 24, S. A. Brelvi Road, Bombay-400 001 Tel: 251017/254593
madison/AP/1941

డీలరు:
మెసర్స్. భారత్ ఏజెన్సీస్
7—2—401, అశోక్ నగర్, (మెయిన్ స్కూల్ పిడి,
సికిందరాబాదు. 500 008.

హక్కులపట్ల అప్రమత్తత అవసరం: భారత మహిళలకు మంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 17: భారతీయ స్త్రీలు తమ హక్కులపట్ల అప్రమత్తతగా ఉండాలని కేంద్ర సమాచార దిస్యూటి మంత్రి కుమారి కుముద్ బెన్ జోషి ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

'భారతీయ మహిళలు—వాస్తవాలు' అన్న అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ గోష్ఠిని ప్రారంభిస్తూ, సంఘంలో కళ్ళు మూసుకొని కూర్చున్నంత మాత్రాన స్త్రీలకు న్యాయం చేకూరదనీ, సమస్యలు పరిష్కారం కాజాలవని అన్నారు.

గోష్ఠిని కొత్తగా ఏర్పాటు అయిన రాజకీయేతర పారిదారిటీ ఫ్రంట్ మహిళా ఐక్య సంఘం నిర్వహించింది.

స్త్రీలు ఆత్మగౌరవాన్ని పెంపొందించు కోవాలని, సంఘంలో సమాన హోదా, అవకాశాలకై పోరాడాలని ఆమె అన్నారు.

దీనికై మహిళా సంస్థలు పటిష్టంగా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంఘంలో అనుకూల వాతావరణం సృష్టించుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. ప్రముఖ పత్రికేయురాలు శ్రీ పి. జి. వర్గీస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో స్త్రీల సంఖ్య బాలురలో 50 శాతం ఉన్నప్పటికీ స్థితిగతులు ప్రతికూలంగా ఉండడంపట్ల విచారం వ్యక్తం చేశారు.

భారతీయ స్త్రీలు దమనీతికి బలవుతున్నారనీ, వారు తమ సామాజిక స్థాయి పెంపొందించుకోవడానికి విద్యా వైద్య సౌకర్యాలు ఉపయోగించుకోవాలని అయన అన్నారు.

మహిళా సంస్థలన్నీ ఐక్యంగా స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోష్ఠిలో పాల్గొన్నవారిలో కుమారి రాణి జెత్మలానీ, శ్రీమతి వీణాముజందార్, ఢిల్లీ పోలీసు అధికారి కిరణ్‌బేడి కూడ ఉన్నారు. [హి.స.]

— : o —

న్యూఢిల్లీ, మార్చి 17: రాజ్యసభలో శుక్రవారం వాడుతోడ్యుక్కుడు, శ్రీశ్యాంలాల్ యాదవ్ ప్రైవేట్ సభ్యుల బిల్లులను ప్రవేశ పెట్టడానికి ఆ సభ్యులు పిలిచినపుడు వారు సభలో లేరు. దానితో అయన తర్వాతి అంశాన్ని తీసుకున్నారు.

బ్యాటరీ ఉపయోగించే వారికి వార్త!

ఉచిత సలహాలతో కూడిన సేవకు ఈ క్రింది కేంద్రాలకు వెళ్ళండి.
GENELEC LIMITED
MEMBER GEC GROUP

755, అన్నాశాలై.
మద్రాసు 600 002
88, ఎమ్.జి. రోడ్ (వర్క్ స్ట్రీటు వక్క),
బెంగుళూరు 560 001
XXXVIII/923 దొరైస్వామి అయ్యర్ రోడ్
ఎర్నాకులము 682 011
మహాత్మాగాంధీ రోడ్
సికింద్రాబాదు 500 003
10/251 అవినాశి రోడ్
కోయంబత్తూరు 641 018

లేక మీ పట్టణంలో ఏర్పాటైన అనుమతింపబడిన నర్సీసు డీలర్ల దగ్గరకు.
ఎక్సైడ్
అతి దీర్ఘకాలం మన్నటానికి తయారైంది.
సక్రమ సేవ మన్నికను మరింత ఎక్కువ చేస్తుంది.
RPS/GENE—8-TL



చర్మ వ్యాధులు
(చక్కెరవ్యాధులు, ఆస్మానివణులు)
దురద, రంగు, నల్లమచ్చలు, తెల్లమచ్చలు, తెల్లపాడలు, (బొల్లి), నూనెపట్టుమాదిరిగారావటం, తిమిరి, మేహము, చక్కెర మూత్రములో, రక్తములో చక్కెర, అతిమూత్రం, బలహీనత, ఆస్మా, దగ్గు, రొమ్ము, సిళ్ళికూతలు, మా వద్ద నైపుణ్యముతో పూర్తిగా నయమవుతుంది.
మా ప్రధాన వైద్యులు
డా॥ ఆర్. వి. రాజన్ ఆర్.ఎం.పి.(ఇండి) గారిని
ఈ క్రింది కేంద్రములో, వెంటనే సంప్రదించి, వారి సలహాతో మీరోగాన్ని నయము చేసుకోడానికి ఈ వేళనే మీరు ప్రయత్నం చేయవలెను. సంప్రదించే ఫీజు 5 రు.లు.
సంప్రదించే వేళలు: ఉ. 9 నుండి 12, సా. 2 నుండి 4 వరకు.

ఎప్రిల్ 18, 19 హైదరాబాద్	తాజమహల్ హోటల్. అబిడ్స్ రోడ్.
20 విశాఖపట్నం	హోటల్ పూటి. డాబా గార్డెన్స్
21 రాజమండ్రి	శాంతివిహార్ హోటల్. మెయిన్ రోడ్.
22 & 23 విజయవాడ	మాడరన్ కేఫ్. పామర్లంగమ్ వాక్.
24 గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ లవ్, స్టేషన్ రోడ్.
25 నెల్లూరు	శ్రీకోమల లాడ్జి, జి. టి. పిడి.
26 తిరుపతి	హోటల్ భీమాస్. రైల్వేస్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI—624 601. Tamilnadu.

1981 జనవరి నెలకు
గుజరాత్ సేవింగ్స్ డ్రా ఫలితం
తేది 7-2-1981 న డ్రా నిర్వహించబడినది

వెంకటేశ్వర 51వ డ్రా నెం: 18107 రూ. 1000, 08667 00708 02225 రూ. 500 ఒక్కొక్కటి, 06971 రూ. 5000— 24412 రూ.3500, 14647 రు. 2,500, 19551 24643 05789 16370 రూ. 500 ఒక్కొక్కటి, 200 బహుమతులు రూ.100 ఒక్కొక్కటి (ఆఖరి మూడునంఖ్యలు) 634 006 781 258 560 489 126 096 300 బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి (ఆఖరి 2నంఖ్యలు) 82 మరియు (ఆఖరి 3 నంఖ్యలు) 789 540.

బాలాజీ 45వ డ్రా: 24032 00914 ఒక్కొక్కటి రూ. 1000

తిరుమల 43వ డ్రా: 11290 01329 రూ.1000 ఒక్కొక్కటి, 1500 బహుమతులు రూ.10 ఒక్కొక్కటి(ఆఖరి 2నంఖ్యలు)89 02 29 36 14

తిరుపతి 38వ డ్రా: 02333 రూ. 1000, 30 బహుమతులు రూ.200ఒక్కొక్కటి(ఆఖరి 3నంఖ్యలు) 399. 1500 బహుమతులు రూ.10 ఒక్కొక్కటి (ఆఖరి 2 నంఖ్యలు) 48 05 97 80 28 తిరుపతి 35 36 37డ్రాలు: 1500 బహుమతులు రు.10ఒక్కొక్కటి(ఆఖరి 2 నంఖ్యలు) 86 07 63 89 10 23 65 98 09 76 64. 20 35 42 70 ★ పద్మావతి 30వ(డ్రా: 7922: రూ.1000, 1200 బహుమతులు రూ. 20 ఒక్కొక్కటి (ఆఖరి 2నంఖ్యలు)61 23. ★శ్రీదేవి 26వ డ్రా: 01590 రూ. 1000, 17581 రూ. 2000, 20బహుమతులు రూ. 150 ఒక్కొక్కటి (ఆఖరి 3నంఖ్యలు) 235 500 ఆదివవు బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి (ఆఖరి 3 నంఖ్యలు) 202 973 648 మరియు (ఆఖరి 2నంఖ్యలు) 05 46 ★ భూదేవి 21వ డ్రా: 20458 రూ.1000, 16122 రూ 2000, 30బహుమతులు రూ. 150 ఒక్కొక్కటి (ఆఖరి 3నంఖ్యలు) 322 600 బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి (ఆఖరి 2నంఖ్యలు) 53 01 ★ మహాదేవి 10వ డ్రా: 27048 రూ.1000, 50479 రూ. 25000, 60బహుమతులు రూ. 500 ఒక్కొక్కటి (ఆఖరి 4నంఖ్యలు) 1340 0898 6510 1895 0037 7561 4890 3467 2642 9264, 1200 బహుమతులు రూ. 20 ఒక్కొక్కటి (ఆఖరి రెండు నంఖ్యలు) 08 75, 1800 బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి (ఆఖరి 2నంఖ్యలు) 70 23 89.

పరాశ్మణి 68వ డ్రా: 05375 రూ. 1000, నెం. 23715 03630 17296 24655 రూ. 500 ఒక్కొక్కటి 19158 రూ. 25000.

విజేతలందర్నీ మేము అభినందిస్తున్నాము.

గుజరాత్ సేవింగ్స్
H.O. 518, జ్యాదేవి రోడ్,
బొంబాయి—400 002.
ఫోన్: 310605, 310533

ఇంగ్లీషులో మాత్రమే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలసిందిగా అన్ని గ్రూపుల సభ్యులందరూ కోరబడుతున్నారు. మేము ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పనూల కేంద్రాలను వాటి రికార్డులతో బొంబాయికి మార్చివేసినందుకు మీ వెంకటి వాయిదాలను బొంబాయి హెడ్ ఆఫీసువద్ద మాత్రమే చెల్లించండి.

పోస్ట్‌మాన్ సమయానికి సరిగ్గా తపాలును గమ్యానికి ఎలా చేర్చగలుగుతున్నాడు!



అతడు ఒక హెచ్ ఎమ్ టి వాచ్‌పై ఆధారపడతాడు గాబట్టి.

ఈ రోజుల్లో ఒక వాచ్ కూడ మీ సైకిల్ లాగా మీవద్ద వుండి తిరవలసిన వస్తువు. ఎందుకంటే వేగంగా పరుగెత్తే మీ ప్రపంచంలో మీ అమూల్యమైన సమయము డబ్బుకంటే విలువైనది. కాలము విలువ తెలిసిన ప్రతి ఒక్కరూ నేడు ఒక వాచ్‌ను ధరిస్తున్నారు.

వాచ్‌లో వుండేది ఏమిటి?

నిజంగా వాచ్ కొనాలనుకున్నపుడు డబ్బు కొద్దిగా ఎక్కువే ఖర్చు చేయాల్సి వుంటుంది మరి. అటువంటప్పుడు ఆ కొనే వాచ్ ఎక్కువ మన్నిక గలదిగా, ఎంతో కాలము మీకు వుపయోగపడేదిగాను వుండాలనుకోవడము సహజమే గదా! కాని మన్నిక గల ఒక సమగ్రమైన వాచ్‌ను తయారుచేయడము అంత సులభమైన విషయము గాదు. అందుకు ఎంతో తర్ఫీదు పొందిన నిపుణులైన పనివారు, ఆధునిక యంత్రాలు వుండి తీరాలి. వీటన్నిటినీ పొందాలంటే ఎంతో కష్టము. కాని మాకు హెచ్ఎమ్‌టిలో ఈ విషయాలన్నీ చక్కగా తెలుసు. ఎందుకంటే భారతదేశంలో మొట్టమొదటి సారిగా స్వదేశీ వాచ్‌ను సంపూర్తిగా స్వశక్తితో తయారుచేసే ఫ్యాక్టరీని స్థాపించడమే గాకుండ మీ పరిశ్రమను ప్రథమంగా భారత దేశంలో ప్రవేశపెట్టిందే మేము.

హెచ్ఎమ్‌టి వాచ్ మన్నికకు కారణమేమిటి?

హెచ్ఎమ్‌టి వాచ్ తయారీ విషయంలో మేము ఏ విషయాన్నీ తేలిగ్గా తీసుకోము ఎంతో నాణ్యమైన ముడిసరుకును మాత్రమే ఎన్నుకుంటాము. వాటిని సమగ్రంగా తర్ఫీదు పొందిన పనివారు మాత్రమే అత్యాధునిక యంత్రాలపై విడిభాగాలుగా తయారు చేస్తారు. ఆ విడిభాగాలను ఎంతో పొందికగా జాగ్రత్తగా అన్ని సౌకర్యాలు గల అసెంబ్లీ హాల్‌లో మాత్రమే వాచ్‌గా రూపొందిస్తారు. ఆ తర్వాతనే కాల ముఖ్యమైన పరీక్షలన్నీ ప్రారంభమవుతాయి. ప్రతి వాచ్ నాణ్యత హెచ్ఎమ్‌టి వారి స్థాయికి సమానంగా వున్నదీ లేనిదీ సమగ్రంగా పరిశీలిస్తారు. ఆ పరీక్షలో వెనుకకు పడిన వాచ్‌లు ఏవిధంగాను బయటికి రాలేవు.

మెరైన కోవకు చెందినవిగా పేరుగాంచాయి.

ఎంతో జాగ్రత్తగా ఒక మంచి వాచ్‌గా తీర్చి దిద్దడము వలన ఏన్నైనా వుపయోగాలున్నాయి. ఈనాడు దేశమంతటా హెచ్ఎమ్‌టి వాచ్‌లు పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవడమే గాకుండ మన్నిక గలవిగా పేరు గాంచాయి. నిజంగా చెప్పాలంటే 1961 వ సంవత్సరంలో తయారుచేసిన మొట్టమొదటి వాచ్ మొదలుకొని ప్రతి ఒకటి నేటికీ ఏ యిబ్బందులూ లేకుండా హాయిగా నడుస్తున్నాయి.

సమయము డబ్బుతో సమాన విలువ గలది. కాబట్టి మీరు ఒక వాచ్‌ను కొనాలనుకున్నపుడు అది మంచి కోవకు చెందినదిగా ఎక్కువకాలము మీకు వుపయోగపడేదిగా వుండేట్టు నిర్ణయించుకోండి.

హెచ్ఎమ్‌టి గడియారాలు
మీ కోరికకై నిరీక్షిస్తుంటాం మా గడియారాల శ్రేణితో ప్రతిక్షణం!

వాచ్ డివిజన్
HMT
దేశానికి సమయాన్ని సూచించువారు
ఫ్యాక్టరీలు: బెంగళూరు (I మరియు II), శ్రీనగర్, తుంకూరు
HMT-W 1054/81 Tel

హెచ్ ఎం టి షో రూములు: ★ హైదరాబాద్— నిజాం షుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, పరేడ్ మైదాన్ రోడ్. ★ [illegible]

హెచ్ ఎం టి. అథరైజ్డు సేల్స్ అండ్ సర్వీసింగ్ ఏజెంట్సు: ★ సికింద్రాబాద్—మెసర్స్. రమేష్ వాచ్ కం., పార్క్ లేన్. ★ హైదరాబాద్—మెసర్స్. నావల్ టేక్, అక్బర్ బాబూల్. ★ మెసర్స్. ఖలీల్ & కం., అబిడ్ రోడ్. ★ గుంటూరు— మెసర్స్. షకీల్ అండ్ కం. మెయిన్ రోడ్. ★ నెల్లూరు— మెసర్స్. మదీనా వాచ్ కం., ట్రంక్ రోడ్. ★ ఏలూరు— మెసర్స్. [illegible] కం., మెయిన్ రోడ్డు. ★ [illegible]— మెసర్స్. మెట్రిక్ వాచ్ కం., గాంధి చౌక్. ★ విజయవాడ— మెసర్స్. అన్సర్ వాచ్ కం., పిట్టంరోడ్డు. ★ విశాఖపట్నం— మెసర్స్. వి. నాగరాజు. మెయిన్ రోడ్డు. ★ [illegible]— మెసర్స్. [illegible] వాచ్ కం., [illegible]

హెచ్ ఎం టి అథరైజ్డు డీలర్సు: ★ విజయవాడ— మెసర్స్. అశోక్ వాచ్ కం., రాష్ట్రపతి రోడ్డు. ★ నరసాపూర్— మెసర్స్. [illegible] రోడ్. ★ హైదరాబాద్— మెసర్స్. కమల్ వాచ్ కం., అబిడ్ రోడ్డు. ★ కర్నూలు— మెసర్స్. నూరాన్ టాన్ రేడియోస్, మునిసిపల్ వాటర్ కాంప్లెక్స్. ★ మచిలీపట్నం— మెసర్స్. [illegible] వాచ్ కం., [illegible] రోడ్డు. ★ [illegible]— మెసర్స్. [illegible] వాచ్ కం., నుబాద్ వీధి. ★ గుంటూరు— మెసర్స్. విజయ అండ్ కం. మెయిన్ రోడ్డు. ★ రాజమండ్రి— మెసర్స్. ఏరుకొండ ప్యాన్సీ జ్యూలర్సు, కోర్టు రోడ్.

రెగాన్ ప్రభుత్వ ధోరణిపై జిమ్మీ కార్టర్ ఆందోళన

ప్లైమౌత్ (జార్జియా) మార్చి 17— అమెరికా కొత్త ప్రభుత్వం పాత కార్యక్రమాలన్ని రద్దు చేస్తున్నందుకు మాజీ అధ్యక్షుడు శ్రీ కార్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కొత్త ప్రభుత్వ కార్యక్రమాలపై విమర్శించే సమయం ఇంకా ఆసన్నం కాలేదని తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

అధ్యక్షుడు స్థానం నుండి వైదొలగిన అర్థాత శ్రీ జిమ్మీకార్టర్ వారువిస్తుడం ఇదేమొదలు. యు. ఎస్. ఎ. కి. తన గృహంలో ఛిన్న ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన—తన కొత్త జీవితం హాయిగానే ఉందని, తన స్మృతులను గురించి వ్రాయడం ఆరంభించానని అన్నారు.

రానున్న కొద్దిమాసాలలో ప్రజల్లో పునరాలోచన ఆరంభం అవుతుందని తాము అనుకుంటున్నామన్నారు శ్రీ కార్టర్.

కొత్త ప్రభుత్వం విఫలం కావాలని నేను కోరుకోవడంలేదు. వారు సఫలం కావాలనే కోరుకుంటాను. అయితే కొన్ని కొన్ని విషయాల్లో దారిమళ్లడం మంచిదికాదనుకుంటున్నాను. మేమూ కొన్ని పొరపాట్లు చేశాం. అని శ్రీ కార్టర్ అన్నారు.

నేను ఇంటికి తిరిగివచ్చిన తర్వాత విదాశ అసంతృప్తులకు లోనవుతానని అందరూ అనుకున్నారు. వాషింగ్టన్‌లో ఉన్న వాలు గేట్లూ బాగా సంతృప్తి చెందాను.అయితే తిరిగి వచ్చిన తర్వాత ఒక్క విషయమేమీ అది విమర్శించలేదు అని కార్టర్ అన్నారు.

అధ్యక్షుడు రేగాన్‌ను గురించి ప్రస్తావిస్తూ ఇనం ప్రతి విషయానికి ఆయన బాధ్యుడని భావిస్తారనుకోను. వారు బడ్జెట్ డైరెక్టరు డేవిడ్ వగైరాలను నిందించవచ్చు. కాని రేగాన్‌ను నిందించరు." అని కార్టరన్నారు.

శ్రీ రెగాన్ విదేశాలకు మానవ హక్కులు అణచివేయడాల అదుపు, పరిసరాలు మున్నగు విషయాల్లో నిర్దాక్షిణ్యమైన పద్ధతులకు లోనుకావల్సి రావచ్చు అని శ్రీ కార్టరుతో అన్నారు.

స్మృతుల గ్రంథం

తాను వ్రాస్తున్న స్మృతులు కథా రూపంగా ఉంటాయని సంభాషణలు చెప్పుకోవడంగా ఉండదని, అయితే పాత సంగతుల విషయం వస్తే అలా కాక ఇలా చేసి ఉండాల్సింది అని వక్కాణించడం జరుగుతుందని కార్టర్ అన్నారు.

అమెరికా బందీల విడుదల విషయంలో ఇరాన్ కావాలని రేగాన్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు ఆగిందని, అలా ఎందుకు చేసిందో తమకు తెలియదని శ్రీ కార్టర్ ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

కొత్త ప్రభుత్వం ఇటీవలి వారాల్లో కొత్త గ్రహాల్లోను కొత్త నగరాల్లోను వనరులకు అన్వేషిస్తున్నట్లుంది కాని మానవ సంపదలో అన్వేషిస్తున్నట్లు లేదని కార్టరు వ్యాఖ్యానించారు.

నా ఉద్దేశంలో జీవితం కోసం అవసరమయిన విద్య, వైద్యం, శిశు రక్షణ, అవసరం, శిక్షణావసరాలకు ఖర్చు పెట్టడం ప్రయోజనకరం అని ఆయన అన్నారు. అయితే ఇటీవలి వారాల్లో నిర్మరింపబడుతున్నదిదే అని ఆయన అన్నారు.

రేగాన్ విధానాలను గురించి ఏమంటారని ప్రశ్నించగా—అందు కొంత ఆయన సిద్ధాంతం ప్రభావం, కొంత కోటీశ్వరుల ప్రభావం అని కార్టర్ అన్నారు.

మోతాదులో దమనకాండ జరిపే ప్రభుత్వాలను అమెరికా సమర్థించనప్పుడు శ్రీ జీన్‌కిర్క్‌పాట్రిక్(యు. ఎన్. రాయబారి) చేసిన సిద్ధాంతాన్ని ఎత్తిపొడుస్తూ శ్రీ కార్టర్ "దానితో వారు మోతాదులో చిత్రహింసలకు బలి అవుతారు" అన్నారు.

సినీ మహా కబుర్లు

క్రాంతిలో సుమ్మడి

'బర్నింగ్ ట్రెయిన్': రైల్వేలకు రు.11 లక్షలు నష్టం

హిందీసినిమా "బర్నింగ్ ట్రెయిన్ మాటింగ్ సమయంలో ఎనిమిది బోగీల పట్టాలు రైల్వేకు రు. 11.49 లక్షలు నష్టం వాటిల్లింది. సినిమా కంపెనీ నుండి కేవలం రు. 1.14 లక్షలు నష్టపరిహారం లభించింది.

భారత అకౌంటెంట్ జనరల్ పరిశీలకులు 1979—80 సంవత్సరం నివేదికలో ఈ విషయం పేర్కొన్నారు.

బొంబాయిలోని పశ్చిమ రైల్వే సినిమా కంపెనీతో బద్ధతతో ఒప్పందం చేసుకోకుండా ఎనిమిది ఫస్ట్ క్లాస్ ఎనిమిది బోగీలను మాటింగ్‌కు ఇచ్చారని, దీనిలో అగ్నిప్రమాద సంఘటనలను చిత్రీకరించారని నివేదిక సూచించింది.

అగ్నిప్రమాద సంఘటనవల్ల బోగీలకు నష్టం వాటిల్లినందున రు. 5.25 లక్షల నష్టపరిహారాన్ని రైల్వే కోరిందనీ, కానీ సినిమా కంపెనీ నుండి 1.14 లక్షల రూపాయలు మాత్రం వసూలు చేయగలిగిందని ఈ నివేదిక తెలిపింది.

ఎనిమిది బోగీల మరమ్మత్తుకు 14 నుండి 19 వారాలు కాలం పట్టగా వాటిని నడుపడానికి 7.08 లక్షల రూపాయలు ఖర్చు అయినదానిని నివేదిక వివరించింది. (హి. ప.)

క్షామప్రాంతాల్లో ఆంధ్రాబాంకు రు. 99 లక్షలు పంపిణీ

ఎం.బి. పాల సమాజం

హైదరాబాదు, మార్చి 17

మొన్నటి మాదిరి పాల సమాజం అధ్యక్షతలో జరిగిన సమావేశంలో 12 సంఘాల వారు పాల్గొన్నారు. చైర్మన్ ఎం. ప్రకాశం అధ్యక్షత వహించారు. కార్యదర్శి సహా. ఎస్. ఎం. డేవిడ్, కోశాధికారి సహా. బి. జార్జి పర్యవేక్షణలో ఉజ్జేమ కూటములు జయప్రదంగా జరిగాయి. డా రివ. డి. జె. అర్జరు, రివ. డి. జె. ప్రసన్న, రెవ. జాషువా ప్రసంగించారు. సహా. ఎం. జె. శామ్యూల్, సహా. కల్పించారు. కార్యదర్శి పందన సమర్పణచేశారు.

హైదరాబాదు, మార్చి 17:

మహబూబ్ నగర్, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో దుర్భిక్షానికి గురయిన ప్రాంతాలలో సహాయం అందజేసేందుకు రు. 40 లక్షలతో ఆంధ్ర బాంకు వివిధ పథకాలను అమలు పరుస్తున్నది. కార్యాలయం సిఫార్సుల మేరకు ఈ జిల్లాలలో ఆంధ్రా బాంకు రు. 99 లక్షలు ఖర్చు అయినవారుని నివేదిక వివరించింది.

'గాంధీ' చిత్రంపై సవివరణ

సర్ రిచర్డ్ అటెన్‌బరో నిర్మిస్తున్న 'గాంధి' చిత్రంలో మహాత్ముని జీవితంలో వివిధ ఘట్టాలను విశదంగా చూపడంగాని స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను పరుగుగా చూపడంగాని జరుగదని రేడియో— సమాచార మంత్రి శ్రీ వసంత సాఠే రాజ్యసభలో చెప్పారు. శ్రీ భోజరాజ్ కిచ్చిన లిఖిత సమాధానంలో మహాత్ముని సందేశాన్ని దేశ దేశాలకు చాటడమే ఈ చిత్రం ప్రధాన లక్ష్యమని శ్రీ అటెన్‌బరో స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ పరిస్థితి దృష్ట్యా స్క్రిప్ట్ విషయంలో కొంత స్వేచ్ఛ నివ్వడం జరిగిందని చెప్పారు.

చైనా చిత్రాలలో 'పంద కుసుమాలు' పదతి

పూర్వం మావో హయాంలో సాంస్కృతిక విప్లవానికి ముందు 'వందపుష్పాలు' అనే పేరుతో ఎలా దోరణి చెలరేగి కాచివ్వండి అనే సూత్రం అమలు చేశారు. ఫలితంగా రచయితలు, కళాకారులు స్వేచ్ఛగా విమర్శలు చేశారు. పట్టుబడిపోయారు. వారిపై దమన కాండ సాగింది. ఇప్పుడు అదే మావో శకం. పర్గం ఎత్తి అదేపాట పాడుతున్నది.

హిందీలో 'దసరా బుల్లోడు'

జానపద ఆరు పిక్చర్స్ నిర్మించే చాదు—సెల్వరాజ్, నృత్యం— సురేష్ హిందీచిత్రం రాష్ట్రప్రేమికుడు సంభాషణలు ఛబ్, కళ— కృష్ణారావు, డైలాగ్స్— సమ్మదేశం అన్నపూర్ణ స్టూడియోస్ లో చిత్రీకరించారు. బిలేంద్ర, షబన అబ్బి పాల్గొన్నారు. ఇంకా ఈ చిత్రంలో రేఖ, ఉత్పల్‌దత్, శ్రీరాంలాగు, పరీక్షిత్—నవీన, నాదిర పున్నారు.

లక్ష్మీకాంత్, ప్యారెలాల్ దర్శకుడు—నిర్మాత పాల్గొన్నారు. బి. బి. రాజేంద్రప్రసాద్.

ఈ చిత్రానికి మూలం తెలుగులో 1971లో విడుదలయిన దసరాబుల్లోడు.

బిందుమువీస్ "అమృతకలశం"లో శరత్ బాబు, కవిత



విజయవాడ – అలంకార్ A/c థియేటర్‌లో ప్రతి రోజు మధ్యాహ్నం 11 గంటలకు ఆట కలదు.



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika I Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna. Phones: 36992, 35867.